తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | బుధవారం-10-సెప్టెంబర్-2025 | సంపుటి:3 | సంచిక:105 | పేజీలు:8 | వెల: రూ.5 | www.telanganamuchatlu.in

# విద్యా రంగంలో సమూల మార్పులు తేవడానికి మద్దతు ఇవ్వండి

## 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి

- తెలంగాణలో సుమారు 90 శాతంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఉన్నారు
- మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాము
- విద్యా సంస్కరణలకు మద్దతు కోసం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం విజ్ఞప్తి
- కొత్త పాఠశాలలకు ఆధునిక వసతులు మరియు సదుపాయాలు
- ఉన్నత విద్యా మరియు మౌలిక వసతుల కోసం నిధుల కేటాయింపు
- నిధుల సేకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు FRBM మినహాయింపు విజ్ఞప్తి
- గత ప్రభుత్వ అప్పుల రీస్ట్రక్చరింగ్ కోసం విజ్ఞప్తి



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ విద్యా రంగంలో సమూల మార్పులు తేవడానికి తాము చేస్తున్నకృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి ముఖ్యమంత్రి ఎ.రేవ ంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి ఢల్లీనార్త్ బ్లాక్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రితో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు.

మిగతా 2లో..

# ఫార్ములా ఈ కారు రేస్ కేసులో మరో సంచలనం



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

ఫార్ములా ఈ కారు రేస్ కేసులో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఫార్ములా ఈ కారు రేస్ కేసులో మాజీమంత్రి కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఇతర అధికారులు బీఎల్ఎన్ రెడ్డి, కిషన్‌రావు, ఎఫ్‌ఈవోలను ప్రాసిక్యూట్ చేసేందుకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే, గవర్నర్ అనుమతి అనంతరం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ కొనసాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి కూడా అనుమతి రాగానే వారిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నారు ఏసీబీ అధికారులు.

మిగతా 2లో..

### తెలంగాణ – ఆంధ్ర ప్రదేశ్‌ల మధ్య

# గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి సీఎం విజ్ఞప్తి

- భారత్ ఫ్యూచర్ సిటీ – అమరావతి – బందరు పోర్టు 12 వరుసల రహదారి ప్రతిపాదన
- పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ – ఆంధ్ర రాజధానుల మధ్య గ్రీన్‌ఫీల్డ్ రోడ్ అవసరం గుర్తు చేసిన సీఎం
- హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆర్థిక, క్యాబినెట్ అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి
- సీఆర్ఐఎఫ్ కింద రూ.868 కోట్ల రహదారి పనులకు త్వరలోనే ఆమోదం వస్తుందని గడ్కరీ హామీ



**ఢిల్లీ,సెప్టెంబర్09(తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి రాష్ట్ర రవాణా మౌలిక వసతుల విస్తరణపై పలు అంశాలను ప్రస్తావించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాజధానుల మధ్య గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించాల్సి ఉందని గుర్తు చేస్తూ, భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు 12 వరుసల రహదారి నిర్మాణానికి వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ రహదారిలో 118 కిలోమీటర్లు తెలంగాణలో, మిగతా భాగం ఆంధ్రప్రదేశ్‌లో ఉంటుందని తెలిపారు. తెలంగాణకు సముద్ర రేవు లేకపోవడం వల్ల సరుకు రవాణా కోసం బందరు పోర్టుకు అనుసంధానం అత్యవసరమని సీఎం వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీలతో కలిసి గడ్కరీ నివాసంలో సమావేశమై రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ రహదారి పనులు, కొత్త అనుమతులు, నిర్మాణ వేగవంతంపై చర్చించారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ (నార్త్)కు 90 శాతం భూ సేకరణ పూర్తయిందని, వెంటనే ఆర్థిక, క్యాబినెట్ అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

మిగతా 2లో..

### పునః మూల్యాంకనం చేయండి..

# లేదంటే మెయిన్స్ మళ్లీ నిర్వహించండి

- గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు కీలక తీర్పు
- గతంలో ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్టు రద్దు చేసిన హైకోర్టు
- మెయిన్స్ అభ్యర్థుల పేపర్లు పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశం



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

గ్రూప్1 మూల్యాంకనాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనరల్ ర్యాకింగ్స్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. తాము విధించిన నిబంధనల మేరకు మళ్లీ మూల్యంకనం చేయాలని ఆదేశించింది. పునః మూల్యాంకనం సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని స్పష్టం చేశారు. 8 నెలల్లోగా మళ్లీ మెయిన్స్ నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. గ్రూప్1 పిటిషన్లపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. గతంలో ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్టును హైకోర్టు రద్దు చేసింది. మెయిన్స్ అభ్యర్థుల పేపర్లు పునః మూల్యాంకనం చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. మోడరేషన్ విధానంలో పునః మూల్యాంకనం చేయాలని గౌరవ కోర్టు నిర్దేశించింది. ఈ సందర్భంగా సంజయ్ సింగ్ వర్సెస్ యూపీఎస్సీ కేసు తీర్పును జడ్జి ప్రస్తావించారు. ఎనిమిది నెలల్లో ప్రక్రియ పూర్తి చేయాలని టీజీపీఎస్సీకి హైకోర్టు సూచించింది. గ్రూప్1 మూల్యాంకనాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో హైకోర్టు తీర్పు రిజర్వ్ చేయగా, తాజాగా గ్రూప్1 పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు నిర్ణయం వెలువరించారు. టీజీపీఎస్సీకి రెండు ఆప్షన్లు హైకోర్టు సూచించింది. మెయిన్స్ అభ్యర్థుల పేపర్లు పునః మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. పునః మూల్యాంకనం సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని ఆదేశించింది. ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. గ్రూప్1 మెయిన్స్‌లో జవాబు పత్రాల మూల్యాంకనం, పరీక్షా కేంద్రాల కేటాయింపులో అవకతవకలు, తెలుగు మాధ్యమంలో జవాబులు రాసిన వారికి అన్యాయం జరిగిందంటూ పలువురు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు సుదీర్ఘ విచారణ నిర్వహించారు.

మిగతా 2లో..

### గ్రూప్–1 పరీక్షలు

# మళ్లీ నిర్వహించాల్సిందే..

- రీవాల్యుయేషన్ చేసినా నిరుద్యోగ అభ్యర్థులకు నమ్మకం కలగదు
- హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి, లేదంటే రిటైర్డ్ జడ్జితో కమిషన్ వేయాలి.
- కేటీఆర్ డిమాండ్



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

గ్రూప్1 మెయిన్స్ రీవాల్యుయేషన్ చేసినా నిరుద్యోగ అభ్యర్థులకు నమ్మకం కలగదు.. వారికి భరోసా కలగాలంటే మరోసారి పరీక్షలు నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. గ్రూప్1 రిక్రూట్‌మెంట్‌లో తప్పు ఎక్కడ జరిగింది, రీవాల్యుయేషన్లో ఇంత పెద్ద మిస్టేక్స్ ఎలా జరిగాయో, ఈ పోస్టులను ఎవరు అమ్ముకున్నారో బయటకు రావాలంటే జ్యుడిషియల్ కమిషన్ వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి, లేదంటే రిటైర్డ్ జడ్జితో కమిషన్ వేయాలి. భవిష్యత్‌లో ఇలాంటివి జరగొద్దంటే జ్యుడిషియల్ కమిషన్ వేసి నిజాలు నిగ్గు తేల్చాలని కేటీఆర్ అన్నారు. నంది నగర్‌లోని తన నివాసంలో నిరుద్యోగ అభ్యర్థులతో సమావేశం అనంతరం వారితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణలోని నిరుద్యోగ యువత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధి నాయకత్వం, రాహుల్ గాంధీ చెప్పిన మాటలను విశ్వసించి ఆ పార్టీకి ఓటేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాడు చెప్పింది. ఇది కాంగ్రెస్ గ్యారెంటీ అంటూ అశోక్ నగర్ దాకా వచ్చి నమ్మబలికే విధంగా వాగ్దానం ఇచ్చారు. వారి మాటలను నమ్మి కచ్చితంగా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడిరచాలనే సంకల్పంతో ఇవాళ ఇక్కడున్న వారంతా మాకు వ్యతిరేకంగా ప్రచారం చేసి మమ్మల్ని ఓడిరచడానికి శతవిధాలా ప్రయత్నించారు. వారంతా కూడా రాహుల్ గాంధీ మాటలను నమ్మారు. 2 లక్షల ఉద్యోగాలంటే నమ్మి కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మా తలరాతలు మారుతాయి.. మా బతుకులు మారుతాయి ఉద్యోగాలు వస్తాయని చెప్పి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అందర్నీ మెప్పించి ఒప్పించి బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న వాతావరణాన్ని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మలిచే దాంట్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన నిరుద్యోగ యువత వీరు. కానీ వారి ఆశలను ఆడియాశలను చేస్తూ.. జాబ్ క్యాలెండర్ అని చెప్పి మోసం చేశారు.

మిగతా 2లో..

### దేశ 17వ ఉపరాష్ట్రపతిగా

# సిపి రాధాకృష్ణన్

## 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉపరాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికల్లో సిపి రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఆయన దేశ 17వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో ఆయనకు 452 ఓట్లు వచ్చాయి. మరోవైపు, బి సుదర్శన్ రెడ్డి ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఆయనకు 300 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావల్సిన ఓట్లు 377. పోలైన వాటిలో 15 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు.



మిగతా 2లో..

### రాజశేఖర్ రెడ్డి బతికుంటే ఈ అబద్ధాలు

# విని సిగ్గుతో తల దించుకునేవాడు

- ఒకరు ఏమో కాళేశ్వరం తిట్టుడు మరొకరు కాళేశ్వరం మొక్కుడు..
- రూ. 7000 కోట్లతో నువ్వు ప్రారంభించబోతున్న పథకం కాళేశ్వరం నీళ్లతో కాదా..?
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి బతికుంటే రేవంత్ రెడ్డి అబద్ధాలు విని సిగ్గుతో తల దించుకునే వాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఒకరు ఏమో కాళేశ్వరం తిట్టుడు మరొకరు కాళేశ్వరం మొక్కుడు.. రూ. 7000 కోట్లతో నువ్వు ప్రారంభించబోతున్న ఈ పథకం కాళేశ్వరం నీళ్లతో కాదా..? మల్లన్న సాగర్ కట్టింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంట.. మల్లన్నసాగర్ 2008, 2009లో రాజశేఖర్ రెడ్డి కట్టిండు అని అంటున్నాడు..

మిగతా 2లో..



# ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది

### మల్లారెడ్డి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

గతంలో ఏపీలో అమ్ముకుని హైదరాబాద్‌కు వచ్చేవారని.. కానీ ఇప్పుడు మొత్తం రివర్స్ అవుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత మల్లారెడ్డి అన్నారు. తెలంగాణలో ఇప్పుడు రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగోలేదని మాజీ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. తన పుట్టిన రోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని మంగళవారం ఉదయం మల్లారెడ్డి దర్శించుకున్నారు.

మిగతా 2లో..

బుధవారం-10- సెప్టెంబర్ 2025

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# విద్యా రంగంలో సమూల మార్పులు తేవడానికి మద్దతు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)



ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని, 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని నిర్మలా సీతారామన్‌ని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కోరారు. గత ప్రభుత్వంలో అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చిందని, వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కోరారు. ముఖ్యమంత్రి గారు చేసిన విజ్ఞప్తుల పై నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి తో పాటు కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి , పోరిక బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉన్నారు.

# తెలంగాణ – ఆంధ్ర ప్రదేశ్‌ల మధ్య గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి సీఎం విజ్ఞప్తి

(మొదటి పేజీ తరువాయి)



అలాగే దానికి సమాంతరంగా ఆర్ఆర్ఆర్ (సౌత్) పనులు కూడా చేపట్టాలని సూచించారు.మన్ననూర్ శ్రీశైలం రహదారి అమ్రాబాద్ టైగర్ రిజర్వులో ఉండటంతో, అక్కడ 4 వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఇది పూర్తయితే కృష్ణపట్నం రేవుతో పాటు మార్కాపురం, కంభం, కనిగిరి, నెల్లూరు ప్రాంతాలకు రాకపోకలు సులభమవుతాయని వివరించారు. రావిర్యాల ఆమంగల్ మన్ననూర్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణం కూడా అత్యవసరమని తెలిపారు. హైదరాబాద్ మంచిర్యాల మధ్య వాహన రద్దీ అధికంగా ఉండడంతో, కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఆర్ఐఎఫ్ కింద రూ.868 కోట్లతో పంపిన రహదారి పనులకు ఆమోదం ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రిప్రతిపాదనలకు గడ్కరీ సానుకూలంగా స్పందించారు. సీఆర్ఐఎఫ్ పనులకు వారంలోపే అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. భారత్ ఫ్యూచర్ సిటీ అమరావతి బందరు పోర్టు గ్రీన్‌ఫీల్డ్ రహదారి విషయంలో త్వరలోనే హైదరాబాదులో సమీక్ష నిర్వహిస్తామని, ఇందుకోసం శాఖాధికారులను పంపుతామని తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీలు రేణుకా చౌదరి, మల్లురవి, పోరిక బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అలాగే ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫార్ములా ఈ కారు రేస్ కేసులో మరో సంచలనం

(మొదటి పేజీ తరువాయి)

కాగా, ఇప్పటికే కేటీఆర్‌ను నాలుగు సార్లు అరవింద్ కుమార్‌ను ఐదుసార్లు విచారించారు ఏసీబీ అధికారులు. ఫార్ములా ఈకారు రేసు కేసులో భారీగా అవినీతి జరిగినట్లు తేల్చారు. ఈ కేసులో క్విడ్‌ప్రోకో జరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. తొమ్మిది నెలల పాటు పకడ్బందీగా ఏసీబీ అధికారులు విచారణ జరిపారు. కేబినెట్ అనుమతి లేకుండానే ఎఫ్ఈవో కంపెనీకి నిధులు మళ్లించినట్లు ఆరోపణలు రావడంతో 19 డిసెంబర్ 2024న ఫార్ములా ఈకారు రేసు కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రూ.54.88 కోట్లకుపైగా నిధులు దారి మళ్లించారని ఆరోపణలు వచ్చాయి. ఫార్ములా ఈకారు రేసు కేసులో క్విడ్‌ప్రోకో జరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు ఏసీబీ అధికారులు.

# గ్రూప్1 పరీక్షలు మళ్లీ నిర్వహించాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

ఈ శతాబ్దపు అది పెద్ద మోసం అయి ఉంటుంది 2 లక్షల ఉద్యోగాల భర్తీ అని కేటీఆర్ పేర్కొన్నారు. గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్‌లో భాగంగా 500 ఉద్యోగాలకు కేసీఆర్ నోటిఫికేషన్ ఇస్తే కాంగ్రెస్ దాన్ని రద్దు చేసి అదనంగా 63 పోస్టులు జోడిరచి.. అంటే 563 ఉద్యోగాలకు ఫ్రెష్ రిక్రూట్‌మెంట్ అని చెప్పి ఎగ్జామ్ పెట్టారు. కేసీఆర్ హయాంలో టీఎస్‌పీఎస్సీ పరీక్ష లీకైందని నిఘా వ్యవస్థ ద్వారా సమాచారం రాగానే.. సీఎంగా కేసీఆర్ నిర్ణయం తీసుకుని.. సరిదిద్దాలనే ఉద్దేశంతో ఆ పరీక్షను రద్దు చేశారు. కానీ ఈ ప్రభుత్వం 563 ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించగా అవకతవకలు జరిగాయి. కేసీఆర్ ఇచ్చిన జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు న్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 ద్వారా అన్యాయం జరుగుతుంది.. దయచేసి సవరించండి అంటే సవరించ లేదు.. పెడచెవిన పెట్టారు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

# పునః మూల్యాంకనం చేయండి.. లేదంటే మెయిన్స్ మళ్లీ నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి)

పేపర్లు దిద్దిన వారిలో ఎక్కువ మందికి తెలంగాణ చరిత్రపై అవగాహన లేదని, దానివల్ల మార్కుల కేటాయింపులో అన్యాయం జరిగిందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదించారు. సబ్జెక్ట్ నిపుణులతోనే జవాబు పత్రాల ముల్యాంకనం జరిగిందని టీజీపీఎస్సీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇటీవల ఏపీలో నిర్వహించిన గ్రూప్ 1లోనూ ఇంగ్లిష్ మీడియం అభ్యర్థులే అధిక సంఖ్యలో ఉన్నారని వెల్లడిరచారు. అభ్యర్థులు రాసిన జవాబుల ఆధారంగానే తప్ప మాధ్యమం ఆధారంగా ఉండవని టీజీపీఎస్సీ న్యాయవాది కోర్టుకు తెలిపారు. పిటిషినర్ల వాదనల్లో వాస్తవం లేదని వివరించారు. ఇరువైపులా వాదనలు విని తీర్పును రిజర్వ్ చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు మంగళవారం ఉత్తర్వులు వెలువరించారు. జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను రద్దూ చేస్తూ తీర్పునిచ్చారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడిన నార్సింగి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిణి

హైదరాబాద్,సెప్టెంబర్9 (తెలంగాణ ముచ్చట్లు):

హైదరాబాద్‌లోని నార్సింగి పురపాలక సంఘం పట్టణ ప్రణాళిక శాఖ అధికారిణి ఎస్.మణి హారిక లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల చేతిలో పట్టుబడ్డారు.



ఫిర్యాదుదారుని బహిరంగంగా ఉన్న ప్లాట్ క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) ప్రొసీడింగ్స్ జారీకి సంబంధించి రూ.10 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. అందులో మొదట విడతగా రూ.4 లక్షలు స్వీకరిస్తుండగా అధికారిణిని రంగేలో పట్టుకున్నారు. అధికారిణిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఏ ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగినా వెంటనే తెలంగాణ అవినీతి నిరోధక శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 1064 కు కాల్ చేయవచ్చని సూచించారు. అదేవిధంగా వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB), ఎక్స్ (@TelanganaACB), వెబ్‌సైట్ (acb.telangana.gov.in) ద్వారా కూడా ఫిర్యాదు చేసేందుకు సౌకర్యం కల్పించారు.ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని అధికారులు స్పష్టం చేశారు.

# ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది మల్లారెడ్డి కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

దర్శనం అనంతరం చామకూర మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణను కేసీఆర్ అభివృద్ధి చేశారని తెలిపారు. హైదరాబాద్‌కు కేటీఆర్ మల్టీ నేషనల్ కంపెనీలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగోలేదని తెలిపారు. గతంలో ఏపీలో అమ్ముకుని హైదరాబాద్‌కు వచ్చేవారని.. కానీ ఇప్పుడు పరిస్థితి మొత్తం రివర్స్ అవుతోందని ఆవేదన చెందారు. తెలంగాణ వాళ్లు కూడా ఏపీలో ఆస్తులు కొని వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తేనే పాత రోజులు వస్తాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణకు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆ దేవుడిని ఈ సందర్భంగా ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబుపై కూడా చామకూర మల్లారెడ్డి ప్రశంసలు కురిపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చంద్రబాబు బాగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఏపీకి ప్రధాని మోదీ రూ.లక్షల కోట్లు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. ఏపీలో అభివృద్ధిని చంద్రబాబు పరుగులు తీయిస్తున్నారని వ్యాఖ్యానించారు.

# దేశ 17వ ఉపరాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్

(మొదటి పేజీ తరువాయి)

దీంతో 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందినట్టు రాజ్యసభ సెక్రటరీ ప్రకటించారు. ఉప రాష్ట్రపతి పదవికి జరిగి ఎన్నికల్లో అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఆయనకు 452 ఓట్లు వచ్చాయి. మొత్తం 781 మంది ఎంపీలలో 14 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. మొత్తం 767 ఓట్లు పోల్ అయ్యాయి సి.పి. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, బి. సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. దీంతో ఉప రాష్ట్రపతి ఎన్నికలో సి.పి. రాధాకృష్ణన్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి, రాజ్యసభ సెక్రటరీ ప్రకటించారు. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అభ్యర్థి, మహారాష్ట్ర గవర్నర్ %జూ% రాధాకృష్ణన్ ప్రతిపక్ష పార్టీ ఇండియా బ్లాక్ అభ్యర్థి, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డిపై ఆధిక్యత సంపాదించారు. పార్లమెంట్ హౌస్‌లో ఉదయం 10 గంటలకు ఓటింగ్ ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. ఓట్ల లెక్కింపు సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైంది.

# రాజశేఖర్ రెడ్డి బతికుంటే ఈ అబద్ధాలు విని సిగ్గుతో తల దించుకునేవాడు

(మొదటి పేజీ తరువాయి)

అనంతగిరి 1.70టీఎంసీ, ఇమాంబాద్ రిజర్వాయర్ 1.5 టీఎంసీ, తడకపల్లి రిజర్వాయర్ 1 టీఎంసీ, తిప్పారం రిజర్వాయర్ 1 టీఎంసీ అన్ని కలిపి ఐదు టీఎంసీలే.. ఐదు టీఎంసీలు మాత్రమే ప్రాణహిత చేవెళ్ల డీపీఆర్‌లో ప్రతిపాదించారు.. మల్లన్న సాగర్ కెపాసిటీ 50 టీఎంసీలు.. కేంద్ర ప్రభుత్వానికి 2008లో డీపీఆర్ పంపితే 2012లో డీపీఆర్‌ను తిప్పి పంపింది సీడబ్ల్యూసీ. ఈ ఐదు టీఎంసీల సామర్థ్యంతో 16 ఎకరాలకు నీళ్లు పారవు. రిజర్వాయర్లకు కెపాసిటీ పెంచుకోండి అని డీపీఆర్‌ను రిజెక్ట్ చేసింది సీడబ్ల్యూసీ. రాజశేఖర్ రెడ్డి బతికుంటే ఈ అబద్ధాలు విని సిగ్గుతో తలదించుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. సాగునీటి అవసరాల కోసం కేసీఆర్ 50 టీఎంసీల మల్లన్న సాగర్ నిర్మించారు. ఇదే రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ కట్టవద్దని 48 గంటలకు దీక్ష చేసిండు.. 2016లో మల్లన్న సాగర్ కట్టాలంటే ప్రజలందరూ రెఫరండం తీసుకుని కట్టాలని దీక్ష చేసిండు అప్పుడు రేవంత్ రెడ్డి.. మల్లన్న సాగర్ కడితే ఆ ప్రాజెక్టు కింద ఒక్కొక్క రైతుకు రెండు ఎకరాలు పండే భూమిని ఇవ్వాలి అని అన్నాడు.. మూసీలో దాదాపు 300 ఇళ్లు ఖాళీ చేయించిండు రేవంత్ రెడ్డి.. అడ్డుకునే తెలివి నీది రేవంత్ రెడ్డి మల్లన్నసాగర్‌కు అడ్డం పడ్డది నువ్వు.. మల్లన్న సాగర్‌లో ప్రజలందరినీ ఒప్పించి మెప్పించి 99 శాతం ప్రజలు కాన్సెంట్ అవార్డు ఇష్టపూర్వకంగా ఇచ్చారు.. మూసీలో మొన్న 300 ఇళ్లను కూలగొట్టిన రేవంత్ రెడ్డి.. చివరికి కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్ రూమ్‌లు మాత్రమే వాళ్ళకి ఇచ్చి ఒక రూపాయి కూడా ఇవ్వలేదు.. మల్లన్న సాగర్‌లో భూమి కోల్పోయిన వారికి అమ్ముకునే హక్కులతో కూడిన 250 గజాల్లో సొంత ఇంటిని కట్టించినం రేవంత్ రెడ్డి మేము.. రెండున్నర లక్షల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజ్ ఇచ్చినం. 18 దాటిన వారికి కూడా నష్టపరిహారం ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మూసీలో ఖాళీ చేయించిన వారికి రూ. 25 వేల చెక్కు ఇచ్చిండు.. ఆ చెక్కులు కూడా బౌన్స్ అయినయ్.. కేసీఆర్ దేశంలో ఎక్కడలేని విధంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ మల్లన్న సాగర్ నిర్వాసితులకు కట్టించాడు.. మూసి నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.






# గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి...

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 9, తెలంగాణ ముచ్చట్లు:

గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పన పై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్కమల్లు మంగళవారం మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో 45 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, పెద్ద గోపవరం గ్రామంలో 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, పెద్ద గోపవరం గ్రామం ఎస్సీ కాలనీలో 85 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బుచ్చిరెడ్డి పాలెం గ్రామం ఎస్సీ కాలనీలో 40 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బనిగండ్లపాడు గ్రామం ఎస్సీ కాలనీలో కోటి 75 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, అయ్య వారిగూడెం ఎస్సీ కాలనీలో 55 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భీమవరం గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.డిప్యూటీ సీఎం పర్యటనకు గ్రామాల్లో జనం తరలివచ్చి డప్పు చప్పులు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో డిప్యూటీ సీఎంపై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. మధిర నియోజకవర్గం ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని, శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి ఆధునిక మౌళిక వసతులను పూర్తి స్థాయిలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని, నియోజకవర్గ ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం ఆలోచిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు.

మధిర నియోజకవర్గం అభివృద్ధి పనులపై డిప్యూటీ సీఎం సమీక్ష

మధ్యాహ్నం బనిగండ్లపాడులో భోజన విరామం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి రెవిన్యూ, ఫారెస్ట్, పంచాయతీ రాజ్, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, పర్యాటకశాఖ అధికారులతో నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వాటి పూర్తికి అధికారులు చేపట్టాల్సిన చర్యలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు.

ఎర్రుపాలెం మండలంలో మామునూరు గ్రామ పరిధిలోని ఇనిద్రమ్మ చెరువును డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రత్యేకంగా ట్రాక్టర్ పై వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, డీపీఓ ఆశాలత, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఎం. ఉషా శారద, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## సేవాభావానికి గుర్తింపు గురుదేవోభావ జాతీయ పురస్కారాల ప్రదానం

**నాగారం, సెప్టెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు):** సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్ అండ్ యోగా ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన గురుదేవోభావ జాతీయ పురస్కారాల ప్రదాన కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మరాబాల్ గోల్డ్ ఐకాన్ మిస్సెస్ సృజన మాట్లాడుతూ, ప్రజల కోసం కష్టపడే నాయకులను గుర్తించి వారికి గౌరవం ఇవ్వడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పేద ప్రజలకు సేవ చేస్తున్న వ్యక్తులను ప్రత్యేకంగా గుర్తించి పురస్కారాలతో సత్కరించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. “సేవ చేయడం ఒక్కరికే కాదు సమాజానికి ఉపయోగపడేలా ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలి. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరిగి ప్రజల్లో సేవాభావాన్ని పెంచాలని కోరుకుంటున్నాను” అని అన్నారు.సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసిన డాక్టర్ గంగి మల్లేష్‌కు గురుదేవోభావ జాతీయ పురస్కారాన్ని అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఈ గౌరవాన్ని అందించడం నా సేవకు గుర్తింపు లభించినట్లుగా భావిస్తున్నాను. ఇది నా బాధ్యతను మరింత పెంచింది. సమాజానికి ఉపయోగపడేలా నా సేవలను కొనసాగిస్తాను” అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు అందించిన భక్తి, సేవాభావంతో నిండిన పాటలు శ్రోతలను ఆకట్టుకున్నాయి. ప్రేక్షకులు, అతిథులు ఉత్సాహంగా చప్పట్లు కొట్టి అభినందించారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు అందరూ నిర్వాహకుల ప్రయత్నాలను కొనియాడారు. ముఖ్యంగా డాక్టర్ గంగి మల్లేష్‌ను సన్మానించడం ద్వారా సేవాస్ఫూర్తిని గౌరవించిన తీరు అందరిని ఆకట్టుకుంది.నిర్వాహకులు మాట్లాడుతూ, “ఇలాంటి పురస్కారాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయి. సేవలో ముందుండే నాయకులు మరింతగా ప్రేరణ పొంది, ఇతరులు కూడా సేవా కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఆసక్తి చూపుతారని ఆశిస్తున్నాం” అని తెలిపారు. ఈ కార్యక్రమం సామాజిక సేవకు గుర్తింపునిచ్చే వేదికగా నిలిచి, సేవాభావంతో పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ మరింత ఉత్సాహాన్ని అందించింది.






## రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మెగాహెల్త్ క్యాంప్

**ఎస్టిఈఎం విద్యా కార్యక్రమం**

**మేడ్చల్ మల్కాజ్గిరి, సెప్టెంబర్ 9 (తెలంగాణ ముచ్చట్లు):** రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆర్ కె ఎస్ సి, రాచకొండ పోలీస్ కమిషనరేట్ తో కలిసి, ఆర్ కె ఎస్ సి చైర్మన్ జి. సుధీర్ బాబు, ఐపీఎస్, మరియు వైస్ చైర్మన్ పి. సుధాకర్, జీఎం, డివిస్ లాబొరేటరీస్, వారి నాయకత్వం మరియు మార్గదర్శకత్వంలో, సామాజిక అవుట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా, రెండు రోజుల మెగా హెల్త్ క్యాంప్‌ను బొమ్మలరామారం మండలంలోని జెడ్పీహెచ్ఎస్ జలాల్పూర్‌లో సెప్టెంబర్ 8 మరియు 9, 2025 తేదీలలో విజయవంతంగా నిర్వహించింది.ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో మహిళలు, వృద్ధులు, చిన్నారులు పాల్గొనడం విశేషం.ఈ హెల్త్ క్యాంప్‌కు బసవతారకం హాస్పిటల్ (క్యాన్సర్ స్క్రీనింగ్, అల్ట్రాసౌండ్, మామోగ్రామ్, జనరల్ ఫిజీషియన్స్ మరియు గైనకాలజిస్టులతో కన్సల్టేషన్), సోలిస్ ఐ కేర్ హాస్పిటల్ (కంటి సంబంధిత పూర్తి వైద్య సేవలు), ఎంఏఏ ఈ ఎన్ టి హాస్పిటల్ (చెవి, ముక్కు, గొంతు చికిత్సలు), స్మైల్ గార్డ్ డెంటల్ హాస్పిటల్ (దంత వైద్య సేవలు, మౌత్ క్యాన్సర్ స్క్రీనింగ్), జీనియా హాస్పిటల్ (ఈ సి జి, కార్డియాలజీ సేవలు, రాండమ్ బ్లడ్ షుగర్ టెస్టులు) వంటి ప్రతిష్ఠాత్మక ఆసుపత్రులు విశేష సహకారం అందించాయి.ఎస్ఎన్ఐఎస్‌టి-ఎన్ఎస్ఎస్‌కు చెందిన గ్రూప్ లీడర్ మణివర్ధన్ రెడ్డి నాయకత్వంలో 40 మంది వాలంటీర్లు సమర్పణతో సేవలందించారు.ఈ అవుట్ రీచ్‌లో భాగంగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టి సి ఎస్) తో కలిసి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ ఆర్ కె ఎస్ సి విభాగాలపై అవగాహన కల్పించడంతో పాటు,15 సంవత్సరాలు పైబడిన అక్షరాస్యత లేని మహిళల్లో ప్రాథమిక శాస్త్రీయ జ్ఞానం పెంపొందించే ప్రత్యేక ఎస్ టి ఈ ఎం ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను ఆర్ కె ఎస్ సి ప్రారంభించింది.ఈ కార్యక్రమానికి రాచకొండ పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ముఖ్య అతిథులు హాజరై మద్దతు తెలిపారు. వీరిలో భువనగిరి డీసీపీ అక్షాంశ్ యాదవ్, ఐపీఎస్ (కన్వీనర్ - సోషియల్ అవుట్ రీచ్, ఆర్ కె ఎస్ సి), భువనగిరి ఏసీపీ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్, భువనగిరి రూరల్ సీఐ ఎన్. చంద్రబాబు, బొమ్మల రామారం ఎస్‌హెచ్ఓ శ్రీ శ్రీశైలం యాదవ్ ఉన్నారు.ఆర్ కె ఎస్ సి తరపున జనరల్ సెక్రటరీ రఘువీర్, జాయింట్ సెక్రటరీ మరియు సి డి సి డైరెక్టర్ వాసుదేవ్ రావు, చీఫ్ కోఆర్డినేటర్ ఎం. సావిత్రి పాల్గొన్నారు.ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తరపున బొమ్మలరామారం ఎంఈఓ డి. రోజారాణి, జెడ్పీహెచ్ఎస్ జలాల్పూర్ హెడ్ మిస్ట్రెస్ పి. నిర్మల జ్యోతి హాజరయ్యారు.ఆరోగ్య సేవలను, విద్యా శక్తివంతీకరణతో కలిపి సమగ్రంగా చేపట్టిన ఆర్ కె ఎస్ సి ఈ వినూత్న ప్రయత్నం స్థానిక సమాజంపై సార్థకమైన మరియు చిరస్థాయిగా నిలిచే ప్రభావాన్ని చూపింది.





## బుద్ధారం గురుకుల ఘటనపై బిఆర్ఎస్ ఆందోళన

**గోపాల్ పేట,సెప్టెంబర్9(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి జిల్లా గోపాల్పేట మండలంలోని బుద్ధారం బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులను ఎలుకలు కరిచిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై బిఆర్ఎస్ నేతలు పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు.

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ మాట్లాడుతూ -

"విద్యార్థులను పరామర్శించడానికి వెళ్లిన మా నేతలను అవమానించిన గురుకుల ప్రిన్సిపాల్ ఆరోగ్యం ను వెంటనే సస్పెండ్ చేయాలి. అధికారుల నిర్లక్ష్యం, ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణం. బాత్రూములు, గదులు, నీటి లీకేజీలు, గోడలపై పాకర వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. వారంలోపుగా సమస్యలు పరిష్కరించకపోతే కలెక్టరేట్ ను ముట్టడిస్తాం" అని హెచ్చరించారు. ఈ ధర్నాలో గోపాలపేట మండల అధ్యక్షుడు బాలరాజు, బిఆర్ఎస్ నాయకులు హేమంత్, సూర్యవంశం గిరి, ఇమ్రాన్, చంద్రశేఖర్, మతీన్, చిట్యాల రాము, జోహెబ్, శ్రీను, నాగరాజు, కాశినాథ్, జహంగీర్, లాలు, వెంకటేష్, మహేందర్, శివ తదితరులు పాల్గొన్నారు. బుద్ధారం బిఆర్ఎస్ నాయకులు బిళ్లకంటి రాజు, వెంకటయ్య హర్యానాయక్, కృష్ణారావు, ఎండీ.గౌస్, లచ్చ గౌడు, ఏషమోని శేఖర్, ఓంకార్, తోళ్ల రవి లక్ష్మయ్య, రాందాస్, రాజు, వాకిటి తిరుపతి, సురేష్, గోపాల్ రావు తదితరులు కూడా పాల్గొన్నారు.



## మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి జన్మదిన వేడుకలు

**కీసర, సెప్టెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ శాసనసభ్యులు, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కీసరలో తెలంగాణ స్తూపం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు, యువకులు కలిసి ఆయన సేవలను స్మరించుకుంటూ కేక్ కట్ చేసి, సేవా కార్యక్రమాలతో జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమాన్ని మాధురి వెంకటేష్ మాజీ సర్పంచ్, రాగుల రమేష్ ముదిరాజ్ కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్, కీసర ముదిరాజ్ సంఘం జనరల్ సెక్రటరీ ఆధ్వర్యం లో బిఆర్ఎస్ కమిటీ సభ్యులు సమన్వయం చేశారు. ముందుగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కేక్ కట్ చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలిపుకున్నారు.

జన్మదిన వేడుకలో భాగంగా, కీసర ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న రోగులకు అరటిపండ్లు పంపిణీ చేశారు. వైద్యసేవలలో ఉన్న వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అదనంగా, “ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత” అనే సందేశంతో ఒక్క మొక్కను నాటి పర్యావరణానికి కృషి చేయాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా మాధురి వెంకటేష్ మాట్లాడుతూ - “ఎమ్మెల్యే ప్రజాసేవలో చూపుతున్న అంకితభావాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకుంటున్నాం. సమాజానికి మేలు చేసే కార్యక్రమా లు మరింతగా జరగాలని ఆశిస్తున్నాం” అన్నారు.రాగుల రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ - “మల్లారెడ్డి రాజకీయాల్లో మాత్రమే కాదు, ప్రజల సంక్షేమానికి కూడా ఎన్నో సేవలు అందిస్తున్నారు. ఆయన జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉంది” అన్నారు.ఈ కార్యక్రమంలో సుమన్ బన్నీ, తుడుం శ్రీను, చినింగని బాలరాజ్, ఆగమయ్య, సతీష్ యాదవ్, గణేష్ ముదిరాజ్, రాజలింగం ముదిరాజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి రేషన్ షాపులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ఆవిష్కరణ కార్యక్రమం

**సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న బీజేపీ నాయకులు**



**నాగారం, సెప్టెంబర్ 09(తెలంగాణ ముచ్చట్లు):** దేశంలోని పేదలు, మధ్యతరగతి ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడానికి ప్రతి రేషన్ షాపులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను ఆవిష్కరించారు. నాగారం ప్రాంతంలో జరిగిన కార్యక్రమానికి నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా దాదాపు 80 కోట్ల మందికి ప్రతి నెలా 5 కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. ఈ పథకం 2019 నుండి 10 సంవత్సరాల పాటు అమలులో ఉండనున్నట్లు పేర్కొన్నారు.ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు సరైన ధృవీకరణ పత్రాలతో తమ హక్కులను పొందాలని ఆయన సూచించారు. దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా ప్రభుత్వ పథకాలను వినియోగించు కోవడం ప్రజల బాధ్యత అని కూడా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక బీజేపీ నాయకులు హాజరయ్యారు. వీరిలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, రామక్క పేట రవీందర్ రెడ్డి, నక్క కిషోర్ గౌడ్, రాకేష్ గౌడ్, జూపల్లి నరేష్, కృష్ణ చారి, రాజు, సతీష్, జిల్లా ఎండోమెంట్ సెల్ సభ్యుడు సంతోష్ పాల్గొన్నారు. అలాగే మహిళల భాగస్వామ్యం పెంచేందుకు మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి పాండే, చంద్రకళ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్యక్రమం ముగింపులో ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకునేందుకు ముందుకు రావాలని, అవసరమైన సమాచారాన్ని స్థానిక అధికారులు అందిస్తారని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలు కూడా తమ మద్దతును తెలియజేసి, ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలిపారు.




## ఎస్టీ హోదా పరిరక్షణకై లంబాడీల ధర్నా

**లంబాడీల ఎస్టీ హోదా ను కాపాడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.**

**రాష్ట్ర వ్యాప్తంగా లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలకు పిలుపు ఇచ్చిన ఎల్ - జేఏసీ.**

**హనుమకొండ సెప్టెంబర్ 9 (తెలంగాణ ముచ్చట్లు):** లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్.జేఏసి) పిలుపుమేరకు మంగళవారం రోజున హనుమకొండ లోని ఏకశిలా పార్కు సమీపంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అమరుడు టాను నాయక్ విగ్రహం వద్ద లంబాడీల ఎస్టీ రిజర్వేషన్లను కాపాడాలంటూ లంబాడీలపై నిరాధార ఆరోపణలు చేస్తున్న కోయ,గోండు కు చెందిన రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో లంబాడీల భారీ నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న లంబాడి గిరిజన విద్యార్థులు,యువకులు,ఉద్యోగులు,మహిళలు పెద్ద ఎత్తున హనుమకొండకు చేరుకొని ఈ ర్యాలీలో పాల్గొన్నారు.స్వార్థపర కోయ గోండుకు చెందిన కొద్దిమంది రాజకీయ నాయకుల వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అదేవిధంగా నాడు తెలంగాణలోని లంబాడీలను రాజ్యాంగబద్ధంగా ఎస్టిలో చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రాష్ట్రంలో అధికారంలో ఉందని లంబాడీల ఎస్టీ రిజర్వేషన్ లను కాపాడవలసిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే ననీ ధర్నాలో పాల్గొన్న నాయకులు స్పష్టం చేశారు. లంబాడీలను నిర్లక్ష్యం చేసిన, సుప్రీంకోర్టులో లంబాడీల పక్షాన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పోరాడకపోయిన రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోనూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలోను లంబాడీల వ్యతిరేకమైన పార్టీలను బొంద పెడతామని హెచ్చరించారు. వెంటనే కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి, కమ్యూనిస్టు పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని అందుకు ఆయా పార్టీలో ఉన్న లంబాడి రాజకీయ నాయకులు బాధ్యత తీసుకోవాలని లేని యెడల ఆయా పార్టీల నుండి లంబాడీలు బయటికి వచ్చి ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.లంబాడీల ఎస్టీ హోదా పరిరక్షణకై 32 జిల్లాలలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలు, సభలను నిర్వహించి నిరసనను తెలుపాలని అందుకు వారం రోజుల్లో కార్యాచరణను రూపొందిస్తామని స్పష్టం చేశారు. లంబాడీల శాంతి ర్యాలీకి జిల్లా యంత్రాంగం పోలీసులు అనుమతి ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా నిరసించారు. ఈ కార్యక్రమంలో లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జైసింగ్ రాథోడ్,కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్,సమన్వయకర్త వి.ఎన్ నాయక్, ఎల్ఆర్పి జాక్ నేత రాజు నాయక్,అముగోత్ వినోద్,లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు వాంకుడోత్ వీరన్న నాయక్,పోరిక గోవింద నాయక్,వీరమ్మ గోపి సింగ్ నాయక్, కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, బానోత్ వసంత్ నాయక్, బానోత్ వెంకన్న నాయక్, డాక్టర్ ఉదయ్ సింగ్ నాయక్,లావుడియా రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్‌లో పేకాట స్థావరం పై పోలీసుల దాడి



**ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్**

**ధర్మసాగర్, సెప్టెంబర్ 09 (తెలంగాణ ముచ్చట్లు):** ధర్మసాగర్ మండలంలోని ధర్మసాగర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో నగదు, వాహనాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల సమాచారం ప్రకారం, పట్టుబడిన వారు - రౌండీ శ్రీను (తండ్రి రాజయ్య, ధర్మసాగర్), ఎత్తరి రాజు (తండ్రి ఎల్లయ్య, మడికొండ), ఆవుల కుమారస్వామి (తండ్రి ఒదాయా, ధర్మసాగర్), ఓర్సు శ్రీనివాస్ (తండ్రి వెంకటయ్య, ధర్మసాగర్), వల్లెపు రాజు (తండ్రి రాములు, ధర్మసాగర్), బొడ్డు జయధీర్ (తండ్రి ఆరోగ్యం, ధర్మసాగర్), బోడ పట్ల రంజిత్ (తండ్రి కుమార్, సాయిపేట).

దాడిలో 104 పేకాట కార్డులు, రూ.1,18,400 నగదు, 4 బైక్‌లు, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఆపరేషన్‌లో ఎస్ఐ జానీ పాషా, ఎస్సై నరసింహారావు, ఎస్సై దిలీప్, సిబ్బంది సంజయ్ కుమార్, రాఘవేందర్, మహబూబ్ పాషా పాల్గొన్నారు. అరెస్టైన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ధర్మసాగర్ ఎస్సై తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# శ్రీనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

**మాట ఇచ్చాం – మాట నిలబెట్టుకున్నాం: కార్పొరేటర్**

**నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులు పూర్తిచేయాలి – కార్పొరేటర్**

**చిల్కానగర్, సెప్టెంబర్ 9 (తెలంగాణ ముచ్చట్లు):** చిల్కానగర్ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో గత కొద్దికాలంగా రహదారి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ కావడం, బురద వల్ల వాహనాలు నడపలేకపోవడం, పాదచారులకు అసౌకర్యంగా మారడం వంటి సమస్యలపై కాలనీ వాసులు పలుమార్లు స్థానిక ప్రతినిధులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు చర్యలు ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, జిహెచ్ఎంసి నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.ఈ రోడ్డు నిర్మాణానికి సుమారు రూ.15 లక్షల వ్యయం కేటాయించబడింది. రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయడమే కాకుండా, దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనిచేయాలని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయడం, వాహనాల రాకపోకలకు అనుకూలంగా పని పూర్తి చేయడం వంటి చర్యలు కూడా చేపట్టాలని సూచించారు.కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు కార్పొరేటర్ చేపడుతున్న చర్యలను అభినందించారు. రహదారి పూర్తయితే, వర్షాకాలంలో నీరు నిల్వ సమస్య తగ్గుతుందని, పిల్లలు పాఠశాలకు సులభంగా వెళ్లగలరని, వృద్ధులు కూడా సౌకర్యంగా సంచరించగలరని తెలిపారు. అలాగే కాలనీ అభివృద్ధికి ఇది మొదటి అడుగు అని, భవిష్యత్‌లో మరిన్ని మౌలిక వసతుల అభివృద్ధికి ఇది ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిహెచ్ఎంసి అధికారులు కూడా పనుల నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. డిఈ వినీల్ గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ తదితరులు పనిని పరిశీలిస్తూ సరైన పదార్థాలు ఉపయోగించేలా చర్యలు చేపడుతున్నారు. అలాగే కాంట్రాక్టర్ పనుల్లో జాప్యం జరిగితే, లేదా నాణ్యతలో లోపాలు గుర్తిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు, జిహెచ్ఎంసి సిబ్బంది కలిసి పనిని విజయవంతంగా పూర్తి చేయాలని సంకల్పించారు. రహదారి పూర్తయిన తర్వాత కాలనీలో జీవన నాణ్యత మెరుగుపడుతుందని, ఇది ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందని భావిస్తున్నారు.



# జగదీశ్వర్ రెడ్డి తల్లి సంవత్సరికానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరు

**పెద్దమందడి,సెప్టెంబర్9(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలానికి చెందిన మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి మాతృమూర్తి కీ. శే. కౌసల్యమ్మ 5వ సంవత్సరిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రామ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సేనాపతి, చిత్తూరు కృష్ణ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, వెల్టూర్ బుషయ్య, మనిగిల్ల శ్రీను, అల్వాల బాల్ రెడ్డి, రఫీ పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజల ఉద్యమ ప్రతిధ్వని కాళోజి

**గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సునీత**

**గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు**

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 9 , తెలంగాణ ముచ్చట్లు;** తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు కొనియాడబడతాడని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సునీత అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సునీత విద్యార్థినులు, అధ్యాపకులతో కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సునీత మాట్లాడుతూ.. కాళోజీ నారాయణరావు సెప్టెంబరు 9, 1914 జన్మించి, నవంబరు 13, 2002న మరణించారన్నారు. కాళోజి తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడన్నారు. ఆయన రాజకీయ, సాంఘిక చైతన్యాల సమాహారం అన్నారు. పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణకిచ్చిన మహనీయుడు కాళోజి అన్నారు. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా తన కలం ఎత్తి ప్రజాకవిగా చరిత్రలో మిగిలిపోయాడన్నారు. కాళోజి తెలంగాణ యాసకి చేసినటువంటి కృషి అభినందనీయమన్నారు. 1992లో కాళోజి భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడని కొనియాడారు. కాళోజీ నారాయణరావు 100వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి ఆయనను గౌరవించిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల తెలుగు విభాగం అధ్యాపకులు విద్యార్థినులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కవిత్వ, ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగ అధ్యాపకులు ఉషారాణి, లీల, రజిత, కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.





# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడిన నూతన కార్యవర్గం**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, సెప్టెంబర్ 9(తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేసి, జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడిన కార్యాచరణను ప్రారంభించారు. జిల్లా కేంద్రంగా ఉన్న ఏ ఎస్ రావు నగర్ లోని డాక్టర్ ఏ ఎస్ రావు సెంచరీ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్రమోహన్ అధ్యక్షత వహించారు.సీనియర్ పాత్రికేయులు బెలిదె అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో, జర్నలిస్టుల సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టాలని సభ్యులు నిర్ణయించారు. ముఖ్యంగా, జర్నలిస్టుల కుటుంబాలకు వైద్యసాయం, విద్యాసహాయం, శిక్షణా శిబిరాలు, సామాజిక భద్రత వంటి అంశాలపై చర్చించారు. అలాగే, స్థానిక మీడియా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా సమన్వయం చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. నూతన కమిటీ ఎన్నిక వివరాలు: అధ్యక్షుడిగా పి. మల్లేష్ గౌడ్ (నినాదం),ప్రధాన కార్యదర్శిగా కుమార్ (ఆదాబ్ హైదరాబాద్), కోశాధికారిగా కోలా సతీష్‌కుమార్ (మెట్రో ఈవినింగ్), ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా: ఎండి. రియాజ్ (సిటీ టైమ్స్), గార్లపాటి శ్రీనివాస్ (ప్రజాతంత్ర), ఎన్. శ్రీనివాస్ రెడ్డి (ఇండియన్ క్రానికల్),కడారి శ్రీనివాస్ (జయబేరి) ఎన్నికయ్యారు.కార్యదర్శిగా: ప్రశాంత్ కుమార్ (ప్రభ న్యూస్), సంయుక్త కార్యదర్శులుగా: ముత్యం ముఖేష్ గౌడ్ (నేషనల్ ఎక్స్ ప్రెస్), గాడిపల్లి పరమేశ్వర్ (తెలంగాణ గళం), ఎన్నికయ్యారు.సీనియర్ పాత్రికేయులు వెంకట్, కీర్తి శీనువాస్, మెరుగు విష్ణుమోహన్,సురేష్ సాగర్, సింగం రాజు, పాండు గౌడ్, ఎస్. మోహన్ రెడ్డి, యాట రాజు, కె. సైదులు, వెంకటాపురం రవి, ఎల్లాగౌడ్,ఎం. చిత్తారి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. కమిటీ త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించి, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని, మీడియా రంగానికి అవసరమైన శిక్షణలు, ప్రభుత్వ పథకాలను అందుబాటులోకి తేవడం కోసం కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.





# ఎస్టీ హోదా పరిరక్షణకై లంబాడీల భారీ ధర్నా !

- లంబాడీల ఎస్టీ హోదా ను కాపాడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే
- రాష్ట్ర వ్యాప్తంగా లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలకు పిలుపు ఇచ్చిన ఎల్ - జేఏసీ

**హనుమకొండ,సెప్టెంబర్09(తెలంగాణ ముచ్చట్లు):** లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్.జేఏసి) పిలుపుమేరకు మంగళవారం హనుమకొండ లోని ఏకశిలా పార్కు సమీపంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అమరుడు టాను నాయక్ విగ్రహం వద్ద లంబాడీల ఎస్టీ రిజర్వేషన్లను కాపాడాలంటూ లంబాడీలపై నిరాధార ఆరోపణలు చేస్తున్న కోయ గోండు కు చెందిన రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో లంబాడీల భారీ నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న లంబాడి గిరిజన విద్యార్థులు యువకులు, ఉద్యోగులు మహిళలు ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున హనుమకొండకు చేరుకొని ఈ ర్యాలీలో పాల్గొన్నారు. స్వార్థపర కోయ గోండుకు చెందిన కొద్దిమంది రాజకీయ నాయకుల వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అదేవిధంగా నాడు తెలంగాణలోని లంబాడీలను రాజ్యాంగబద్ధంగా ఎస్టీలో చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు కూడా రాష్ట్రంలో అధికారంలో ఉందని లంబాడీల ఎస్టీ రిజర్వేషన్ లను కాపాడవలసిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదేననీ ధర్నాలో పాల్గొన్న నాయకులు స్పష్టం చేశారు. లంబాడీలను నిర్లక్ష్యం చేసిన, సుప్రీంకోర్టులో లంబాడీల పక్షాన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పోరాడకపోయిన రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోనూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలోను లంబాడీల వ్యతిరేకమైన పార్టీలను బొంద పెడతామని వక్తలు హెచ్చరించారు. వెంటనే కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి కమ్యూనిస్టు పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని అందుకు ఆయా పార్టీలో ఉన్న లంబాడి రాజకీయ నాయకులు బాధ్యత తీసుకోవాలని లేనియెడల ఆయా పార్టీల నుండి లంబాడీలు బయటికి వచ్చి ఉద్యమంలో పాల్గొనాలని వక్తులు పిలుపునిచ్చారు. లంబాడీల ఎస్టీ హోదా పరిరక్షణకై 32 జిల్లాలలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలు, సభలను నిర్వహించి నిరసనను తెలుపాలని అందుకు వారం రోజుల్లో కార్యాచరణను రూపొందిస్తామని స్పష్టం చేశారు. లంబాడీల శాంతి ర్యాలీకి జిల్లా యంత్రాంగం పోలీసులు అనుమతి ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా నిరసించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్ జేఏసీ) కన్వీనర్ జైసింగ్ రాథోడ్, కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్, సమన్వయకర్త వి.ఎన్ నాయక్, ఎల్ఆర్పి జాక్ నేత రాజు నాయక్, అముగోత్ వినోద్, ఎల్ జాక్, లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు వాంకుడోత్ వీరన్న నాయక్, పోరిక గోవింద నాయక్, వీరమ్మ గోపి సింగ్ నాయక్, కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, బానోత్ వసంత్ నాయక్, బానోత్ వెంకన్న నాయక్, డాక్టర్ ఉదయ్ సింగ్ నాయక్, బానోత్ మంగీలా నాయక్, సమ్మయ్య రాథోడ్, లకావత్ కరుణాకర్ నాయక్, పాడియా గాంగు నాయక్, బానోత్ బిక్షపతి నాయక్, లావుడియా రాజు నాయక్, మూడు రమేష్ నాయక్, అజ్మీర వెంకట్ నాయక్, సునావత్ జవహర్ లాల్, భీమా నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, ధరావత్ రామచంద్రనాయక్, రామెల్ నాయక్, నరేందర్ పవార్, ధరంసోత్ అనసూయ, బానోత్ నెహ్రూచంద్ నాయక్ ,సంతోష్ నాయక్, సిద్ధు నాయక్, తిరుపతి నాయక్, సునీల్, గులాబ్ సింగ్, నరేందర్, రవినాథ్ , గోవర్ధన్ నాయక్, రవీందర్, బాలు నాయక్ తేజా నాయక్ , మరియు 5 వేల మంది లంబాడీలు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 9, తెలంగాణ ముచ్చట్లు;** పిఎసిఎస్ చింతకాని సంఘంలో సభ్యత్వం కలిగిన నాగిలిగొండ గ్రామానికి చెంది న రైతు పదిలౌజు రవికుమార్ ఇటీవల మరణించినందున వీరికి సంఘం ద్వారా వచ్చిన గ్రూప్ ఇన్సూరెన్స్ డబ్బులు యాభై వేల రూపాయల చెక్కును వీరి భార్య ఉమా కి సంఘ అధ్యక్షులైన కొండపల్లి శేఖర్ రెడ్డి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మారగని శ్రీనివాసరావు, రైతులు కొనకంచి నర్సయ్య, ఆళ్ల కృష్ణ, నాగేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు..

# కాళోజి నారాయణరావు 111వ జయంతి కార్యక్రమం

**కమలానగర్‌లో ఘనంగా స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహణ**



**ఏ ఎస్ రావు నగర్, సెప్టెంబర్ 9(తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11 గంటలకు కమలానగర్ కార్యాలయంలో ప్రముఖ కవి పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు 111వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ అధ్యక్షుడు గొడుగు యాదగిరి రావు అధ్యక్షత వహించారు.ముందుగా ఐద్వా జిల్లా కార్యదర్శి వినోద కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్ఫూర్తి గ్రూప్ సీనియర్ నాయకుడు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ, కాళోజి నారాయణరావు ప్రజా ఉద్యమాలకు అంకితభావంతో పనిచేసిన గొప్ప వ్యక్తిత్వం అని కొనియాడారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను తీవ్రంగా ప్రతిఘటించిన ఆయన పౌరహక్కుల ఉద్యమాలు, ప్రజాతంత్ర పోరాటాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నారని తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య పిలుపుతో సత్తుపల్లి నియోజకవర్గం నుండి వెంగళరావుకు వ్యతిరేకంగా పోటీ చేసిన కాళోజి, బహుభాషా పాండిత్యంతో అనేక గ్రంథాలను రచించారని చెప్పారు.అధ్యక్షుడు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ, మహారాష్ట్రలో జన్మించినప్పటికీ వరంగల్లో స్థిరపడి తెలుగులో విలువైన రచనలు చేసిన కాళోజి "పుట్టుక నీది, చావు నీది, బతుకుతా దేశానిది" అంటూ ప్రజలకు గొప్ప సందేశాన్ని అందించారని అన్నారు. గత ప్రభుత్వం ఆయన జన్మదినోత్సవాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిందని, కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ పురస్కారంతో గౌరవించిందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, ఐద్వా ప్రతినిధులు వినోద, లక్ష్మి, పూజ, జయరాజ్ ప్రసంగించారు. అనంతరం సభ్యులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాస్, ఉన్నికృష్ణన్, జె.చంద్రశేఖర్, గౌసియా, శోభ, శారద, వినోద, లక్ష్మి, పూజ, జయరాజ్, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా కవి కాళోజి జయంతి వేడుకలు..

**హసన్ పర్తి,సెప్టెంబర్ 9(తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ ప్రజా కవి కాళోజి జయంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ మునిసిపాలిటీ 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో వీరబోయిన తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు,వివిధ పార్టీల నాయకులు , సామాజిక వాదులు,గ్రామ ప్రజలు ఘనంగా కాళోజి జయంతిని నిర్వహించారు.

ఈ సందర్భంగా వీరబోయిన తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ తొలి పొద్దు కాళోజి అని అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అంటూ వందేళ్ల కిందట పుట్టి వెయ్యేళ్లకు సరిపడా మెదళ్లను కదలించిన ఈ శతాబ్దపు మేటి కవి మన కాళోజీ అని ప్రజల బ్రతుకు కోసం కవిత్వం రాసిన ప్రజాకవి ప్రజల ఆత్మగౌరవం కోసం హక్కులు అడిగిన ప్రజల మనిషి కాళోజి అని కొనియాడారు. తెలంగాణ ప్రజల యాస,భాషకు ఊపిరి పోసి స్వరాష్ట్ర కాంక్షను రగిలించి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి కాళోజి తెలంగాణ ఉద్యమం నడిపిన ప్రజావాది మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి ,ఊపిరి ఉన్నంత వరకు, తన కలం ప్రజల కోసమై కవాతు చేసిందని అని కాళోజి ఉద్యమస్ఫూర్తిని కొనియాడారు. ఎర్ర ప్రకాష్,కల్వచర్ల సుదర్శన్ మాట్లాడుతూ తన కలంతో సమాజాన్ని మేలుకొలిపి తన అక్షరాలతో తెలంగాణ ప్రజలను ఎంతో చైతన్యం చేసి తన త్యాగానికి స్ఫూర్తిగా సామాజిక తెలంగాణ వర్ధిల్లాలి అని కాళోజి త్యాగాన్ని సామాజిక సేవను గుర్తు చేశారు. జీవితాంతం సమాజం కోసం తెలంగాణ కోసం బ్రతికి పోరాటం చేశాడని అని కాళోజి యొక్క గొప్పతనాన్ని వివరించారు.కాళోజి రాసిన అక్షరాలతో ఎంతోమందిని చైతన్యం చేసి తన అక్షర తూటాలతో తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను తయారుచేసి ప్రత్యేక రాష్ట్ర సాధనలో కాళోజీ పాత్ర ప్రత్యేకమని కాళోజీ గొప్పతనాన్ని వివరించారు. కాళోజీ ఆలోచనలను సమాజంలో నిత్యం కొనసాగించాలని కాళోజి పోరాటాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాడి రామకృష్ణారెడ్డి , గంగిళ్ళ భాస్కర్ రెడ్డి,రేణుకుంట్ల రాజయ్య, నేదునూరి సాంబయ్య, శ్రీనివాస్,బోద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,నేదనూరి సాంబయ్య,బొర్ర సురేష్,ముజ్జిగా అజయ్, గోపనబోయిన సతీష్,గోలి విద్యాసాగర్ రెడ్డి,గోపరాజు కుమారస్వామి,గాజుల రాజు, బొర్ర తిరుపతి,వెలిసోజు రవీందర్,వెంకటేశ్వర్లు బుచ్చి తేజ,రణధీర్,మంద క్రాంతి,దాది దేవరాజ్,పున్నయ్య,మెడికల్ షాపు రాజు , వీరబోయిన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## అవిశ్వాస తీర్మానంలో ఓడిన ప్రధాని.. ఫ్రాన్స్‌లో కూలిపోయిన ప్రభుత్వం

ఫ్రాన్స్‌లో రాజకీయ సంక్షోభం నెలకొంది. పార్లమెంటులో అవిశ్వాస తీర్మానంలో ప్రధానమంత్రి ఫ్రాంకోయిస్ బేరౌ ఓడిపోవడంతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. దీంతో, ఫ్రాన్స్ కేవలం 12 నెలల్లోనే నాల్గవ ప్రధానమంత్రిని ఎన్నుకోనుంది. గత ఏడాది డిసెంబర్‌లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ నియమించిన ప్రధాని బేరౌకు వ్యతిరేకంగా 364194 ఓట్ల మెజారిటీ రావడంతో అవిశ్వాస తీర్మానంలో ఓడిపోయాడు. ఫ్రాన్స్ ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడిపై బేరౌ స్వయంగా పార్లమెంటులో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు. అవిశ్వాస తీర్మానానికి ముందు ఫ్రెంచ్ జాతీయ అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. ఫ్రాన్స్ అప్పులను అరికట్టడానికి తన ప్రణాళికలకు మద్దతు ఇవ్వాలని ఆయన శాసనసభ్యులను కోరారు. యూరప్‌లో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన ఫ్రాన్స్‌పై ఉన్న అప్పులు బెదిరింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. "ప్రభుత్వాన్ని కూల్చివేసే శక్తి మీకు ఉంది.. కానీ వాస్తవాన్ని తుడిచిపెట్టే శక్తి మీకు లేదు" అని పేర్కొన్నారు.



## వాణిజ్య అడ్డంకులు పెరగడం వల్ల ప్రపంచ వృద్ధికి హానీ


వాణిజ్యపరమైన ఆంక్షలు, ఆర్థిక విధానాలను రాజకీయం చేయడం ప్రపంచ వృద్ధికి సహాయపడటానికి బదులు ఎక్కువ హానీ కలిగిస్తాయని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ అన్నారు. సోమవారం బ్రిక్స్ దేశాల వర్చువల్ సదస్సులో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తరపున మాట్లాడిన ఆయన.. ప్రపంచ ఆర్థిక రంగంలో నేడు వాణిజ్య విధానాలు, మార్కెట్ యాక్సెస్ ప్రధాన సమస్యలు. స్థిరమైన వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రపంచానికి నిర్మాణాత్మక, సహకార విధానాలు అవసరం. ప్రస్తుతం ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వీటిని పరిష్కరించడంలో దేశాలు విఫలమవుతున్నాయని, ప్రపంచ వాణిజ్యంలో న్యాయం, పారదర్శకత తప్పనిసరి అన్నారు. మార్కెట్ అవకాశాలను సమానంగా అందించకపోవడం మూలంగా చాలా దేశాలు నష్టపోతున్నాయని జైశంకర్ అభిప్రాయపడ్డారు. అడ్డంకులను సృష్టించడం, లావాదేవీలను క్లిష్టతరం చేయడం సహాయపడవు. వాణిజ్య చర్యలను వాణిజ్యేతర విషయాలకు అనుసంధానం చేయడం కూడా సహాయపడదని జైశంకర్ అన్నారు. చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డి సిల్వా వర్చువల్‌గా హాజరైన ఈ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రిక్స్ దేశాలు ఆదర్శంగా ముందుకు సాగాలని చెప్పారు. బ్రిక్స్ తన సభ్య దేశాల మధ్య వాణిజ్యాన్ని సమీక్షించడం ద్వారా దీన్ని అధిగమించవచ్చు. భారత్ విషయానికి వస్తే, కొన్ని బ్రిక్స్ దేశాలతో భాగస్వామ్య లోటు కనిపిస్తోంది. అందుకు వేగవంతమైన పరిష్కారాల కోసం ఒత్తిడి చేస్తున్నామని పేర్కొన్నారు.

## ఇండియాలో టిక్ టాక్ రీఎంట్రీ.. క్లారిటీ ఇచ్చిన కేంద్ర మంత్రి

భారత్ చైనా మధ్య మళ్లీ సంబంధాలు బలపడుతున్న సంగతి తెలిసిందే. అమెరికాతో దూరం పెరిగిన తరవాత భారత్ చైనాకు దగ్గరవుతోంది. మరోవైపు వొడాఫోన్, ఎయిర్‌టెల్ లాంటి నెట్‌వర్క్స్ టిక్ టాక్‌కు యాక్సెస్ ఇచ్చాయి. ఈ క్రమంలో ఇండియాలో బ్యాన్ చేసిన ప్రముఖ సోషల్ మీడియా యాప్ టిక్ టాక్‌కు తిరిగి అనుమతించబోతున్నారంటూ రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై తాజాగా కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. ఓ ఇంటర్వ్యూలో భారత్ లో తిరిగి టిక్ టాక్‌కు అనుమతిస్తున్నారా అంటూ ప్రశ్నించగా.. తమకు టిక్ టాక్‌కు అనుమతి ఇవ్వాలంటూ ఎలాంటి ప్రతిపాదన రాలేదన్నారు. దీంతో టిక్ టాక్ రీ ఎంట్రీ వార్తలకు ఆయన చెక్ పెట్టారు. ఇదిలా ఉంటే భారత ప్రభుత్వం జూన్ 2020లో 59 చైనీస్ యాప్స్‌ను బ్యాన్ చేసింది. అప్పటికే ఇండియాలో టిక్ టాక్ యూజర్లు 200 మిలియన్లకు పైగా ఉన్నారు. దీంతో పాటు అప్పుడప్పుడే పాపులర్ అవుతున్నా హలో యాప్‌ను కూడా బ్యాన్ చేసింది. చైనీస్ యాప్స్ కీలక సమాచారాన్ని దోచుకుంటున్నాయని, స్వీయ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందనే ఉద్దేశ్యంతోనే భారత్ చైనీస్ యాప్‌లను బ్యాన్ చేసింది. తరవాత ప్లే స్టోర్ నుండి సైతం వీటిని తొలగించారు. ఇక కేంద్ర మంత్రి తాజాగా ఇచ్చిన ప్రకటనతో టిక్ టాక్ ఇండియాలోకి రావడం కష్టమే అని అర్థం అవుతోంది.





# కెనడా మెట్రోలో భిక్షాటన చేస్తున్న భారతీయ యువతి వీడియో వైరల్!



కెనడాలోని ఓ మెట్రో స్టేషన్‌లో భిక్షాటన చేస్తూ భారతీయ యువతి కెమెరాకు చిక్కింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియో పై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. వీడియో ప్రకారం.. యువతి వయసు సుమారు 2530 ఏళ్లకు పైగా ఉండొచ్చని నెటిజన్‌ల అంచనా. చేతిలో ఒక అట్ట ముక్క పట్టుకుని స్టేషన్‌లో కూర్చొని కన్పించింది. ఆమె ఇండియన్ అని గ్రహించిన ఓ వ్యక్తి చూసి వీడియో తీయడం మొదలు పెడతాడు. వెంటనే యువతి ముఖంపై అట్ట ముక్క పెట్టి ఫేస్ కవర్ చేస్తుంది. ఆ వ్యక్తి కంటిన్యూగా వీడియో తీయడంతో యువతి అక్కడి నుంచి వెంటనే ఎస్కేప్ అవుతుంది. కెనడియన్ స్టేషన్‌లో భిక్షాటన చేస్తున్న భారత మహిళ కనిపించిందని వీడియో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు 2.3 మిలియన్ల వ్యూస్, 14వేలకు పైగా లైక్ వచ్చాయి. ఈ ఘటనపై నెటిజన్‌లు రకరకాలుగా స్పందించారు. భిక్షాటన చేయడానికి వీసా తీసుకోని వెళ్లిందని పలువురు నెటిజన్‌లు సెటైర్లు వేశారు. యువతి చేసిన పని తప్పుగా తీసుకోవాల్సిన అవసరం లేదని, డబ్బుల కోసం చెడ్డ పనులు చేసే బదులు.. ఇలా భిక్షాటన చేయడం మంచి మార్గమేనని, వీలైతే తనకు సహాయం చేయాలని ఓ నెటిజన్ కామెంట్ హైలెట్‌గా నిలిచింది. ఈ ఘటనతో విదేశాల్లో భారతీయ విద్యార్థుల పరిస్థితిపై మళ్లీ చర్చకు దారితీసింది. విదేశాల్లో చదువుకోవడానికి లేదా ఉద్యోగాల కోసం వెళ్లిన భారతీయులు ఇలాంటి పరిస్థితులకు గురవ్వడం విచారకరమని పలువురు నెటిజన్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకోడానికి వెళ్లిన కొందరు విద్యార్థులు పార్ట్‌టైమ్ జాబ్స్ దొరకక ఇబ్బందులు పడుతుండటంతో ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయని నెటిజన్లు అభిప్రాయ పడ్డారు. అయితే ఇక్కడ భిక్షాటన చేస్తున్నట్లు కన్పిస్తున్న యువతి నిజంగా విద్యార్థినేనా? లేక వేరే కారణాలతో భిక్షాటన చేస్తోందా? స్క్రిప్ట్ వీడియోనా..? అన్నది స్పష్టత రావాల్సి ఉంది. కొంత మంది నెటిజన్‌లు మాత్రం కావాలనే తీసిన ఫేక్ క్రియేటివ్ వీడియో అని కామెంట్‌లో తెలిపారు.

## నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాదారులకు షాక్.. కొత్త రూల్స్ పెట్టిన అమెరికా

సుంకాల వివాదం కారణంగా భారత్ అమెరికాల మధ్య సంబంధాలు క్షీణించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అమెరికా వీసా నిబంధనలను కఠినతరం చేసింది. భారతీయులతో సహా నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసాకు దరఖాస్తు చేసుకునే వారు ఇప్పుడు ఇంటర్వ్యూ కోసం వారి దేశంలో లేదా చట్టబద్ధమైన నివాస స్థలంలో అపాయింట్‌మెంట్ తీసుకోవాలని యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఈ మేరకు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఇది వెంటనే అమల్లోకి రానున్నట్టు పేర్కొంది. దీంతో వీసా దరఖాస్తుదారులు తమ దేశం లేదా యూఎస్ ఎంబసీలో వీసా ఇంటర్వ్యూకు అపాయింట్ మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. వేరే దేశాల నుంచి అప్లికేషన్ పెట్టుకోవడానికి వీలుండదు. కాగా, నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా అనేది విదేశీయులు తాత్కాలిక ప్రయోజనాల కోసం యూఎస్‌లోకి ప్రవేశించడానికి అనుమతిస్తుంది. ఇది పర్యాటకం, వ్యాపారం, వైద్య చికిత్సలు సహా ఇతర కొన్ని పనులకు మాత్రమే ఇస్తారు. అమెరికా తాజా నిబంధనలతో భారతీయులపైనా ప్రభావం పడనున్నట్టు తెలుస్తోంది. సింగపూర్, థాయిలాండ్, జర్మనీలలో ఇంటర్వ్యూకు దరఖాస్తు చేసుకున్న భారతీయులను ప్రభావితం చేయనుంది. వారి దరఖాస్తులు పెండిరగ్‌లో ఉంటాయి. అలాగే అమెరికాకు వెళ్లాలనుకునే భారతీయులు విదేశాల్లో %బీ%1 (బిజినెస్), %బీ%2 (టూరిస్ట్) వీసాల అపాయింట్‌మెంట్ పొందలేరు. అంతకుముందు భారత్‌లో వీసా ఇంటర్వ్యూలకు ఎక్కువ కాలం పట్టేది. దీంతో భారతీయ పౌరులు ఇంటర్వ్యూలకు విదేశాలకు వెళ్లేవారు. ఇకపై ఇండియాలోనే వారు ఇంటర్వ్యూకు షెడ్యూల్ చేసుకోవాలి.



## ఆ దేశాలపై టారిఫ్‌లు వేయడం సరైందే.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ

రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలపై సుంకాలు విధించడం సరైందేనని, ఇది మంచి ఆలోచన అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తెలిపారు. రష్యా దురాక్రమణను ఆపడానికి మరిన్ని కఠిన చర్యలు అవసరమని నొక్కి చెప్పారు. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్‌పై సుంకాలు విధించాలనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రణాళికలపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. రష్యాతో ఒప్పందాలు కొనసాగించే దేశాలపై సుంకాలు విధించడం సరైన ఆలోచన అని, యుద్ధ ప్రయత్నాలకు మద్దతిచ్చే దేశాలపై ఆర్థిక ఆంక్షలు విస్తరించాలన్నారు. మాస్కో ఆర్థికంగా నష్టాన్ని చవి చూడాలని అప్పుడు మాత్రమే నిజమైన ఫలితాలు వెల్లడవుతాయని చెప్పారు. పుతిన్‌పై ఒత్తిడి తీసుకురావడం ఎంతో అవసరమని, ఈ విషయంలో ట్రంప్ సరిగ్గానే వ్యవహరిస్తున్నారన్నారు. యుద్ధాన్ని పరిష్కరించాలంటే రష్యాతో అన్నిరకాల డీల్స్ ఆపేయాలని, మరిన్ని ఆంక్షలు విధించాలని తెలిపారు. యుద్ధ విరమణకు రష్యా అధ్యక్షుడు పుతిన్ నిజాయితీగా సంప్రదింపుల్లో పాల్గొనడం లేదని ఆరోపించారు. కాగా, రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సంధికి భారత్ ప్రయత్నిస్తున్న తరుణంలో జెలెన్ స్కీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ రష్యా నుండి ఆయిల్స్ కొంటున్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వేసిన అత్యధిక సుంకాలు సమర్థిస్తూ వుండటం ఆదేశ అధ్యక్షుడు జెలన్స్కీ మూరు?డు అని తెలుస్తోంది. ఎలుక వెళ్ళి ఏనుగుతో యుద్ధం జరిగితే దాని బ్రతుకు ఏమౌతుంది. భారత్ ఉక్రెయిన్ సామాన్య ప్రజలకు మానవతా సహాయం అందించాలి కానీ ఆ దేశ మూర? అధ్యక్షుడు జెలన్స్కీ కి మాత్రం కాదు.



## రోగిని 5 కి.మీ.లు మోసిన హెల్త్ సూపర్‌వైజర్



ఒడిశాలో అధిక వర్షాలతో కొండచరియలు విరిగి పడి రోడ్లు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలోనే అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళను హెల్త్ సూపర్‌వైజర్ తన భుజాలపై మోసుకుంటూ అంబులెన్స్ వద్దకు చేర్చాడు. ఈ ఘటన మల్కన్‌గిరి జిల్లాలో చోటుచేసుకుంది. మైథిలి బ్లాక్ పరిధిలోని తులసి గ్రామానికి చెందిన మంగళ్‌దీ దురువా అనే మహిళ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ ప్రాంతంలోని రోడ్లు ధ్వంసమై వాహన రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆ మహిళను ఆస్పత్రికి తీసుకెళ్లడం కష్టంగా మారింది. ఆమె ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబసభ్యులు అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు. రహదారి దెబ్బతినడంతో అక్కడికి వాహనం చేరుకోలేకపోయింది. అయితే.. కుటుంబసభ్యులు ఓ కర్రకు వస్త్రం కట్టి అందులో ఆమెను మోసుకుంటూ తీసుకెళ్లారు. ఇది గమనించిన హెల్త్ సూపర్‌వైజర్ హరికృష్ణ సైతం వారికి అండగా నిలిచాడు. ఆ మహిళను 5 కిలోమీటర్ల మేర మోసుకుంటూ అంబులెన్స్ వద్దకు చేర్చాడు. అనంతరం అక్కడి నుంచి ప్రాథమిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. హెల్త్ సూపర్‌వైజర్ చొరవను గ్రామస్థులు అభినందిస్తున్నారు.


## దిగొచ్చిన నేపాల్ ప్రభుత్వం..

**సోషల్ మీడియాపై బ్యాన్ ఎత్తివేత**

నిరసనలు తీవ్రతరం కావడంతో నేపాల్ ప్రభుత్వం సోషల్ మీడియాపై బ్యాన్ ఎత్తివేసింది. అత్యవసరంగా కేబినెట్ సమావేశం నిర్వహించి ప్రభుత్వం నిషేధాన్ని ఉపసంహరించుకుంది. ఈ మేరకు నేపాల్ కమ్యూనికేషన్ మంత్రి పృథ్వీ సుబ్బ గురుంగ్ మీడియాకు వెల్లడిరచారు. దీంతో ప్రస్తుతం నేపాల్‌లో అన్ని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ పనిచేస్తున్నాయి. ఇదిలా ఉంటే సోషల్ మీడియా మతపరమైన విద్వేషాలు, ఫేక్ న్యూస్ ప్రచారం ఎక్కువ అవ్వడంతో అన్ని సోషల్ మీడియా సంస్థలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆ ఆదేశాలను పట్టించుకోకపోవడంతో 26 సోషల్ మీడియా సంస్థలను నిషేదించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. అందులో ఫేస్ బుక్, ట్విట్టర్, వాట్సాప్, యూట్యూబ్ లాంటి ప్రముఖ యాప్స్ సైతం ఉన్నాయి. అయితే బ్యాన్ తరవాత దేశంలోని యువత అంతా రోడ్లపైకి వచ్చారు. నేపాల్ రణరంగంగా మారిపోయింది. సోమవారం విద్యార్థులు, యువత నేపాల్ రాజధాని కాఠ్మండులో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన తీవ్రరూపం దాల్చగా పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించడంతో పాటు వాటర్ క్యానన్‌లతో అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఘర్షణలో దాదాపు 20 మంది మరణించగా మరో 250 మంది గాయపడ్డారు. నిరసనలు మరింత తీవ్రతరం అయ్యాయి. యువత ప్రధాని ఇంటినే ముట్టడిరచారు. దీంతో నైతిక బాధ్యత వహిస్తూ నేపాల్ హోంమంత్రి రమేష్ లేఖక్ తన పదవికి రాజీనామా చేశారు. నేడు బ్యాన్ ఎత్తివేసి సోషల్ మీడియా సంస్థలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఐపీఓకు సిద్ధమవుతున్న ఎల్‌జీ ఇండియా




దక్షిణ కొరియాకు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఎల్‌జీ ఈ ఏడాదిలోనే అతిపెద్ద ఐపీఓకు సిద్ధమవుతోంది. ఎల్‌జీ కంపెనీ తన ఇండియా యూనిట్ అయిన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూను ప్రారంభించనుంది. స్టాక్ మార్కెట్ల నుంచి కంపెనీ సుమారు రూ. 15,000 కోట్ల వరకు నిధులను సమీకరించేందుకు అక్టోబర్ మొదటివారంలో సబ్‌స్క్రిప్షన్ ప్రారంభిస్తుందని బ్యాంక్ వర్గాలు తెలిపాయి. అయితే, ప్రస్తుతం ఈక్విటీ మార్కెట్లు హెచ్చుతగ్గులకు లోనవుతున్న కారణంగా స్థిరమైన పరిస్థితుల కోసం కంపెనీ ఎదురుచూస్తోంది. ఇప్పటికే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఎల్‌జీ ఇండియా పబ్లిక్ ఇష్యూకు ఆమోదం తెలిపింది. కంపెనీ తన ఇండియాలోని 15 శాతం వరకు వాటాను విక్రయించాలని భావిస్తోంది. అంటే ఇది దాదాపు 10.2 కోట్ల షేర్లకు సమానం. గతేడాది అక్టోబర్‌లో హ్యుండాయ్ ఐపీఓ తర్వాత, దేశంలో ఇదే రెండవ అతిపెద్ద ఐపీఓ కానుంది. 2025లో ఇప్పటివరకు దాదాపు 30 ఐపీఓలు రూ. 60,000 కోట్లకు పైగా సేకరించాయి. వీటిలో హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ. 12,500 కోట్ల ఐపీఓనే అతిపెద్దది. ఎల్‌జీ ఇండియాతో పాటు ఈ ఏడాది టాటా కేపిటల్, అర్బన్ కంపెనీ, బోట్ వంటి ప్రముఖ కంపెనీలు కూడా ఐపీఓ కోసం సిద్ధంగా ఉన్నాయి.

# సెప్టెంబర్ 15 నుంచి యూపీఐ కొత్త రూల్స్.. ఇక రోజుకు రూ.10 లక్షలు




దేశీయ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) దూసుకెళ్తోంది. మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో యూపీఐ వాటానే 80 శాతం వరకు ఉంటున్నట్లు పలు నివేదికలు చెబుతున్నారు. ఈ క్రమంలో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు కీలక మార్పులు చేస్తూ వస్తోంది. యూజర్ల భద్రతకు భరోసా కల్పిస్తూ ట్రాన్సాక్షన్ లిమిట్ సైతం పెంచుతోంది. మరోసారి యూపీఐలో కొత్త మార్పులు అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఎంపిక చేసిన వర్గాలకు ట్రాన్సాక్షన్ పరిమితులను పెంచుతున్నట్లు తెలిపింది. ముఖ్యంగా వ్యాపారాలు చేసే వారు, పెద్ద మొత్తంలో ట్రాన్సాక్షన్లు చేసే వారికి ఈ కొత్త రూల్స్ ఉపయోగపడనున్నాయి. సెప్టెంబర్ 15, 2025 నుంచే ఈ కొత్త రూల్స్ అమలులోకి తీసుకురానున్నారు. యూపీఐ కొత్త రూల్స్ ప్రకారం.. ఒక యూజర్ 24 గంటల్లో (ఒక్క రోజులో) రూ.10 లక్షల వరకు ట్రాన్సాక్షన్ చేయవచ్చు. అయితే, ప్రత్యేక ధ్రువీకరణ పొందిన వారు, వ్యాపారులకు ఇది వర్తిస్తుంది. అయితే, ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తి మధ్య జరిగే ట్రాన్సాక్షన్ల పరిమితుల్లో ఎలాంటి మార్పులు లేవు. ప్రస్తుతం వారు రోజుకు రూ.1 లక్ష వరకు పంపించవచ్చు. ఆ లిమిట్‌లో ఎలాంటి మార్పులు లేవని గమనించాలి. ఎంపిక చేసిన వారికి మాత్రమే రూ.10 లక్షల వరకు అవకాశం కల్పిస్తున్నారు. క్యాపిటల్ మార్కెట్ పెట్టుబడులు, ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపుల వంటి వాటి కోసం అయితే యూపీఐ లిమిట్ రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నారు. 24 గంటల్లో గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు అనుమతిస్తారు. ఇక ట్రావెలింగ్ సెక్టార్‌లో ట్రాన్సాక్షన్ లిమిట్ రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచారు. రోజులో గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు అవకాశం ఉంటుంది. మరోవైపు.. క్రెడిట్ కార్డుల బిల్లుల కోసం అయితే ఒకేసారి రూ.5 లక్షల వరకు చేసే అవకాశం కల్పిస్తున్నారు. అయితే, రోజు వారీ లిమిట్ రూ.6 లక్షలు ఉంటుంది. రుణాల ఈఎంఐల చెల్లింపుల పరిమితిని రూ.5 లక్షలకు పెంచారు. అయితే ఒక రోజులో గరిష్ఠంగా రూ.10 లక్షలే పంపించవచ్చు. బంగారం, వెండి, డైమండ్ ఆభరణాల కొనుగోళ్ల కోసం రూ.1 లక్షగా ఉన్న పరిమితిని రూ.2 లక్షలకు పెంచారు. అయితే, ఒక రోజులో గరిష్ఠంగా రూ.6 లక్షల వరకే అనుమతి ఉంటుంది. ఇగ బ్యాంకింగ్ రంగంలో డిజిటల్ విధానం ద్వారా టర్మ్ డిపాజిట్లలో ఒక రోజుకు రూ.5 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ఇప్పటి వరకు ఈ పరిమితి రూ.2 లక్షలుగా ఉండగా దానిని రూ.5 లక్షలకు పెంచారు. ట్రాన్సాక్షన్ లిమిట్ పెంచుతూనే రోజు వారీ గరిష్ఠ పేమెంట్ల పరిమితులు విధించింది ఎన్‌పీసీఐ. పెరిగిపోతున్న సైబర్ మోసాల నుంచి యూపీఐ యూజర్లను రక్షించేందుకు ఈ మేరకు రోజు వారీ గరిష్ఠ లిమిట్ పెట్టినట్లు తెలుస్తోంది.

# వినియోగదారులకు పూర్తి జీఎస్టీ ప్రయోజనాలు

కేంద్ర మంత్రి పియూష్ గోయల్ జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలను పూర్తిగా ప్రజలకు అందించాలని మరోసారి పరిశ్రమ వర్గాలను కోరారు. దీనివల్ల దేశీయ డిమాండ్‌ను పెరుగుతుంది, వ్యాపారాలకు కొత్త అవకాశాలను తెరుస్తుంది, దేశ ఆర్థికవ్యవస్థ పునాదులను బలోపేతం చేస్తుందని అన్నారు. సోమవారం ఇంజనీరింగ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (ఈఈపీసీ) ఇండియా కార్యక్రమంలో పీయుష్ గోయల్ మాట్లాడుతూ.. 'పన్ను సరళీకరణతో పాటు జీఎస్టీ రేటు కోతలు దేశీయ డిమాండ్‌ను పెంచుతాయి. చిన్న, పెద్ద సంస్థలు మరిన్ని అవకాశాలను పొందుతాయి, ఉద్యోగావకాశాలు, ఆదాయాలు పెరుగుతాయి. ఇది దేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఒక మంచి వృద్ధి అవకాశమన్నారు. ఈ సందర్భంగా గోయల్.. ప్రపంచంలోని ఏ శక్తి కూడా భారత్‌ను ప్రపంచ సూపర్ పవర్‌గా ఎదగకుండా ఆపలేదని విశ్వాసం వ్యక్తం చేశారు. దాన్ని దృష్టిలో ఉంచుకునే సమాన ప్రయోజనాలు ప్రతి పౌరుడికి అందాలని, జీఎస్టీ కోత ప్రయోజనాలు వినియోగదారులకు నేరుగా చేరాలని ఆయన అన్నారు. ఇది సమ్మిళిత వృద్ధిని, పటిష్టమైన ఆర్థికవ్యవస్థను అందిస్తుందని చెప్పారు. ప్రస్తుతం దాదాపు 4 ట్రిలియన్ డాలర్ల విలువైన మన ఆర్థికవ్యవస్థ, రాబోయే 22.5 ఏళ్లలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. 2047 నాటికి కనీసం 30 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని పీయుష్ గోయల్ అంచనా వేశారు. జీఎస్టీ సరళీకరణ, మౌలిక సదుపాయాల వృద్ధితో, మనదేశం ప్రపంచ శక్తిగా అవతరించే మార్గంలో బలంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ పిలుపును స్వీకరించి స్వదేశీ ఉత్పత్తుల వాడకాన్ని పెంచేందుకు మద్దతు ఇవ్వాలని పరిశ్రమలను కోరారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, మనం తయారు చేసుకున్న వస్తువులను ప్రోత్సహించడం ద్వారా, వ్యాపారాలు ఆర్థిక భద్రత, జాతీయ పురోగతికి దోహదపడతాయని వివరించారు. దేశంలో తయారైన అధికనాణ్యతా ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా అమ్ముడయ్యేలా చూసుకోవాల్సిన అవసరాన్ని పీయుష్ గోయల్ ప్రస్తావించారు. మనదేశం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయ భాగస్వామిగా ఉంది. దాన్ని కొనసాగించడం చాలా ముఖ్యం అని అన్నారు.



## మలబార్, తనిష్క్, జోయాలుక్కాస్‌లో 22 క్యారెట్ల బంగారం ధర..

బంగారం ధరలు ఇటీవలి కాలంలో భారీగా పెరుగుతున్నాయి. అధిక సుంకాల అనిశ్చితులు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాల వంటి ప్రధాన కారణాలతో బంగారం రేట్లు రికార్డ్ స్థాయిలో దూసుకెళ్తున్నాయి. భారతీయుల విషయానికి వస్తే బంగంరా అంటే కేవలం ఒక పెట్టుబడి మార్గమో, ఒక ఖనిజమో కాదు అంతకు మించి. భారతీయుల సంస్కృతి, సాంప్రదాయాలు, ఉత్సవాలకు బంగారానికి విడదీయరాని బంధం ఉంది. బంగారం ఒక వ్యక్తి సామర్థ్యాన్ని, ఆర్థిక స్థితిని సూచిస్తుంది. దీపావళి, అక్షయ తృతీయ, పెళ్లిళ్లు, కుటుంబ ఉత్సవాల వంటి ప్రత్యేక కార్యక్రమాల్లో బంగారం ఉపయోగిస్తారు. మహిళలు ఆభరణాలుగా ధరిస్తారు. దీంతో మన దేశంలో బంగారానికి ఎప్పుడూ ఫుల్ డిమాండ్ ఉంటుంది. ఏడాది పొడవునా కొంటూనే ఉంటారు. అయితే, ఇప్పుడు బంగారం ధరలు భారీగా పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రముఖ జువెలరీ బ్రాండ్స్‌లో సెప్టెంబర్ 8, 2025వ తేదీన 22 క్యారెట్ల బంగారం (ఆభరణాల తయారీ గోల్డ్ ధర) రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. అయితే, ఈ కథనంలో సూచిస్తోన్న నగల తయారీ బంగారం ధరల్లో ఎలాంటి జీఎస్టీ, మేకింగ్ ఛార్జీల వంటివి కలపడం లేదు. ప్రాంతాలను బట్టి పన్నులు, ఛార్జీలు మారుతుంటాయని గమనించాలి. తనిష్క్ జువెలరీలో సెప్టెంబర్ 8, 2025 సోమవారం రోజున సాయంత్రం 5 గంటల ప్రాంతంలో 22 క్యారెట్ల బంగారు నగలకు తులం రేటు రూ. 99,750 వద్ద ఉంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో ఇవాళ 22 క్యారెట్ల బంగారం ఆభరణాల రేటు తులానికి రూ. 99,850 వద్ద ఉంది. జోయాలుక్కాస్‌లో సెప్టెంబర్ 8వ తేదీన సాయంత్రం బంగారం ధరలు చూస్తే 22 క్యారెట్ల బంగారు నగలు తులానికి రూ. 99,850 వద్ద ఉంది. ముంబై, బెంగళూరు, ఢిల్లీ, అహ్మదాబాద్ వంటి ఆన్‌లైన్ స్టోర్స్‌లోనూ ఇదే ధర ఉంది. కల్యాణ్ జువెలర్స్‌లో సోమవారం రోజు సాయంత్రం ఆభరణాల బంగారం (22 క్యారెట్లు) తులానికి రూ. 99,850 వద్ద ఉంది. ముంబై, ఢిల్లీ, బెంగళూరు, అహ్మదాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇదే ధర చూపిస్తోంది.

## రాణించిన ఐటీ షేర్లు.. లాభాల్లో ముగిసిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. సెప్టెంబర్ 11న జరిగే బోర్డు సమావేశంలో షేర్ల బైబ్యాక్‌పై నిర్ణయం తీసుకోనుండడంతో ఇన్ఫీ షేర్లు నేడు రాణించాయి. టీసీఎస్, హెచ్‌సీఎల్ షేర్లు కూడా సూచీలకు ఊతమిచ్చాయి. దీనికితోడు అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు తోడవ్వడంతో మన సూచీలు నేడు రాణించాయి.

సెన్సెక్స్ ఉదయం 81,129.69 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,787.30) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే జోరు కొనసాగింది. ఇంట్రాడేలో 81,181.37 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 314 పాయింట్ల లాభంతో 81,101.32 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 95.45 పాయింట్ల లాభంతో 24,868.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.10గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాజీస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటెర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, టైటాన్ షేర్లు నష్టపోయాయి. ఆసియా మార్కెట్‌లలో కోస్పీ, హాంగ్‌సెంగ్ మార్కెట్లు లాభాల్లో ముగియగా.. జపాన్ నిక్కీ నష్టపోయింది. యూరోపియన్ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.55 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,653.04 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




## భారత్‌లో 'స్టార్‌గేట్'.. దిగ్గజ డేటా సంస్థలతో ఓపెన్ ఏఐ చర్చలు..!

అమెరికాకు చెందిన కృత్రిమ మేధ సంస్థ ఓపెన్ ఏఐ భారత్‌లోని డేటా సెంటర్ల కంపెనీలతో చర్చలు జరుపుతోంది. వీటిల్లో సిఫి టెక్నాలజీస్, యట్టా డేటా సర్వీసెస్, ఈ2ఈ నెట్‌వర్క్స్, కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా చేపట్టిన గ్లోబల్ జాయింట్ వెంచర్ స్టార్‌గేట్‌ను భారత్‌కు తీసుకురావడంలో భాగంగా ఇవి జరుగుతున్నాయి.

మరోవైపు ఓపెన్ ఏఐ గత ఆరు నెలలుగా చమురు, టెలికాం రంగ సంస్థ రిలయన్స్‌తో కూడా చర్చలు జరుపుతోంది. ఈ విషయాన్ని ఆ సంస్థే వెల్లడించింది. ఇప్పటికే రిలయన్స్ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను జామ్‌నగర్‌లో నిర్మించేందుకు సిద్ధమైంది. మరోవైపు రిలయన్స్, ఓపెన్ ఏఐ ఎటువంటి బహిరంగ ప్రకటన చేయలేదు. ప్రస్తుతం చర్చలు డేటా కంపెనీల ఏర్పాటు, వాటికి అవసరమైన విద్యుత్తు, ఇతర సరఫరాల లభ్యత వంటి వాటిపై కూడా చర్చలు జరుగుతున్నాయి. స్టార్‌గేట్ ప్రాజెక్టును తమ దేశానికి తీసుకురావాలని కొన్నాళ్ల క్రితం భారత ప్రభుత్వం ఓపెన్ ఏఐను కోరింది. భారతీయుల డేటాను స్థానికంగా ఉంచేటట్లు చేయడమే దీని లక్ష్యం. ఈనేపథ్యంలో తాజాగా చర్చలు మొదలయ్యాయి. భారత ప్రభుత్వం కూడా దీనిలో కొన్ని బిలియన్ డాలర్ల మేరకు పెట్టుబడి పెట్టనున్నట్లు తెలుస్తోంది.

భారతదేశం ఓపెన్ ఏఐకు కీలక మార్కెట్‌గా ఎదుగుతోంది. భవిష్యత్తులో దానికి అత్యధిక ఆదాయం కూడా ఇక్కడినుంచే లభించనుంది. ఈ క్రమంలో ఆ కంపెనీలో భాగమైన స్టార్‌గేట్ ప్రాజెక్టులో చెప్పుకోదగిన వాటాను భారత్‌లో పెట్టాల్సిఉంటుందని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. ఆ సంస్థ కూడా ప్రజల డేటాను స్టోర్ చేయడం, ప్రాసెస్ చేయడం లాంటివి చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా, ఏడబ్ల్యూఎస్ వంటి కంపెనీలు భారత్‌లో భారీ డేటా సెంటర్లను నిర్వహిస్తున్నాయి. వీటిల్లో కొన్ని విస్తరిస్తున్నాయి కూడా. దీంతో లేటెన్సీ తగ్గడంతోపాటు.. వారి సేవల నాణ్యత కూడా మెరుగుపడుతోంది. గత నెల ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ మాట్లాడుతూ అమెరికా తర్వాత భారత్ తమకు అతిపెద్ద మార్కెట్ అని పేర్కొన్నారు. ఇక్కడ తమ కంపెనీలు వేగంగా ఎదుగుతాయని చెప్పారు. ఇప్పటికే కంపెనీ న్యూదిల్లీలో సరికొత్త ఆఫీస్‌ను ఏర్పాటుచేస్తోంది. స్థానిక నియామకాలను కూడా మొదలుపెట్టింది. ధరలను భారత కరెన్సీల్లోకి మార్చి సబ్‌స్క్రైబర్లను పెంచుకొంటోంది. ఓపెన్ కీలక ఆసియా దేశాల్లో వినియోగదారుల డేటాను అక్కడే స్టోర్ చేసే ప్రక్రియను మే నెలలోనే మొదలుపెట్టింది.

# ఆ బెనిఫిట్స్ ఏం లేవ్.. జీఎస్టీ తగ్గింపుపై బాంబు పేల్చిన ట్యాక్స్ విభాగం




వస్తు సేవల పన్ను జీఎస్టీలో మార్పులు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి. జీఎస్టీ 2.0లో కేవలం రెండు పన్ను శ్లాబులు 5, 18 శాతం ఉంటాయి. 12, 28 శ్లాబులను తొలగించారు. దీంతో చాలా రకాల వస్తువులు, సేవలపై పన్నుల భారం తగ్గి ప్రజలకు ప్రయోజనాలు అందనున్నాయి. ఈ క్రమంలోనే జీఎస్టీ కొత్త రూల్స్ గురించి చాలా రకాలుగా సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో ఓ వైరల్ పోస్టుపై కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ విభాగం క్లారిటీ ఇచ్చింది. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అమలులోకి వస్తోన్న జీఎస్టీ కొత్త రూల్స్ కింద కొత్త ట్రాన్సిషన్ బెనిఫిట్స్ ఉంటాయన్న ప్రచారాన్ని ఖండిరచింది. అలాంటి బెనిఫిట్స్ ఏం లేవని తేల్చేసింది. ఈ మేరకు ఆ ప్రకటన జారీ చేసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్, కస్టమ్స్ విభాగం (సీబీఐసీ) ఛైర్మన్ ఓ ప్రకటన చేశారంటూ సోషల్ మీడియాలో జీఎస్టీ బెనిఫిట్‌స్‌కి సంబంధించి ఓ పోస్ట్ సర్క్యులేట్ అవుతోంది. జీఎస్టీ మార్పుల ద్వారా చాలా రకాల బెనిఫిట్స్ ఉంటాయని, ప్రధానంగా యుటిలైజ్డ్ సెస్ క్రెడిట్, మినహాయింపు ఉన్న సరఫరాల ఐటీసీ వంటివి ఉంటాయని ఆ పోస్టులో రాసుకొచ్చినట్లు సీబీఐసీ తెలిపింది. సెప్టెంబర్ 22, 2025 నుంచి ఈ కొత్త ధరల సవరణ అమలులోకి తెస్తున్నట్లు సీబీఐసీ ఛైర్మన్ జారీ చేసినట్లు పోస్ట్ పేర్కొందని, అది తప్పుడు ప్రచారమని స్పష్టం చేసింది. అలాంటి ప్రచారాలు తప్పుడు, తప్పుదారి పట్టించేవి అని తెలిపింది. సీబీఐసీ ప్రకటన ప్రకారం.. 'జీఎస్టీ మార్పుల ద్వారా చాలా రకాల బెనిఫిట్స్ ఉంటాయంటూ సీబీఐసీ ఛైర్మన్ జారీ చేసినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న ఓ పోస్టు మా దృష్టికి వచ్చింది. అన్‌యుటిలైజ్డ్ సెస్ క్రెడిట్, ఎగ్జెంప్టెడ్ సప్లాయిస్ ఐటీసీ, కొత్త ధరల సవరణ బెనిఫిట్స్ వంటివి అందులో క్లెయిమ్ చేశారు. అటువంటి వాదనలు వాస్తవంగా తప్పు, తప్పుదారి పట్టించేవని తెలియజేస్తున్నాం' అని పేర్కొంది. దేశ ప్రజలు, ట్రేడ్ యూనియ్లు, ఇండస్ట్రీ కమ్యూనిటీల సభ్యులు, ఇతర భాగస్వామ్యులు ఇలాంటి వాటిని నమ్మవద్దని సూచించింది. ప్రభుత్వం అధికారికంగా జారీ చేసే నోటిఫికేషన్లు, సర్క్యులర్లు, ఎఫ్ఏక్యూలను మాత్రమే చూడాలని కోరింది. దాని ద్వారానే తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల గురించి తెలుసుకోవాలని స్పష్టం చేసింది. సెప్టెంబర్ 3వ తేదీన జరిగిన జీఎస్టీ 56వ కౌన్సిల్ సమావేశంలో జీఎస్టీ సంస్కరణలకు ఆమోదం లభించింది. దీంతో దేశంలో రెండు శ్లాబుల వ్యవస్థ అమలు కాబోతోంది. 5, 18 శాతం మాత్రమే జీఎస్టీ శ్లాబులు ఉంటాయి. అయితే, సైన్ గూడ్స్, లగ్జరీ వస్తువులకు సంబంధించి 40 శాతం ట్యాక్స్ శ్లాబ్ తీసుకొస్తున్నారు. వాటి ధరలు అమాంతం పెరుగుతాయి. కానీ, చాలా వరకు నిత్యావసర వస్తువుల ధరలు దిగివస్తాయని చెప్పవచ్చు. 12, 28 శాతం శ్లాబులను పూర్తిగా తొలగించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లేపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
బుధవారం-10- సెప్టెంబర్ 2025
వరంగల్


# ఓటేయడం రాని నేతలను ఎన్నుకున్నామా?

తెలంగాణ ముచ్చట్లు ప్రత్యేక కథనం

దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంత పవిత్రమో తెలిసిందే. ప్రజల ఓట్లతో గెలిచి పార్లమెంటుకు చేరిన నేతలు దేశ అత్యున్నత పదవులకు జరిగే ఎన్నికల్లో తమ ఓటును వినియోగించడం సాధారణం. అయితే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో 15 మంది ఎంపీల ఓట్లు చెల్లకపోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.
ఒక సాధారణ ఓటరు చేసిన తప్పిదం కంటే ప్రజల తరపున శాసనసభలకు, పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించే నేతల ఓట్లు చెల్లకపోవడం మరింత ఆశ్చర్యకరంగా, నిరాశాజనకంగా మారింది. పార్లమెంట్ వంటి వేదికకు వెళ్లిన వారు కూడా ఓటు వేయడం రాదా? అనే ప్రశ్నలు ప్రజల మధ్య వినిపిస్తున్నాయి.
ఇదే మొదటిసారి కాదు. గతంలో తెలంగాణలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పెద్ద ఎత్తున గ్రాడ్యుయేట్ ఓట్లు చెల్లకపోవడంతో ఎన్నికల ప్రక్రియపై విమర్శలు వెల్లువెత్తాయి. ఆ అనుభవం తర్వాత కూడా ప్రజా ప్రతినిధులు సరైన అవగాహన లేకుండా ఓటు వేయడం ప్రజాస్వామ్యానికి పరాభవకరమని భావిస్తున్నారు.
ఈ 15 ఓట్లు ఫలితాన్ని మార్చకపోయినా, మెజార్టీ తేడాపై ప్రభావం చూపే అవకాశం ఉన్నది. ఇదే ఇతర సందర్భాల్లో జరిగితే దేశ రాజకీయ దిశను మార్చివేసే పరిస్థితి కూడా తలెత్తవచ్చు. ఇలాంటి నిర్లక్ష్యానికి కారణం నేతల నిర్లిప్తతా? లేకపోతే ఎన్నికల నియమావళిపై అవగాహన లోపమా? అనేది పెద్ద ప్రశ్న.
ప్రజలు ఎన్నుకున్న నేతలు ఓటేయడం కూడా రాకపోతే ప్రజాస్వామ్యానికి అవమానమే అని పలువురు విమర్శిస్తున్నారు.
"ఓటు వేయడం రాని నేతలను ఎన్నుకున్నాం, ప్రజాస్వామ్యానికి ఇది ఎలాంటి విజయం?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.







## ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు హక్కు వినియోగించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

ఉపరాష్ట్రపతి ఎన్నికలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఓటు వేశారు. పార్లమెంటులో నిర్వహించిన ఎన్నికలో ఆమె తన ఓటు హక్కును వినియోగించారు. దేశ ప్రజాస్వామ్య పరంపరలో భాగమైన ఈ ఎన్నికలో పాల్గొనడం గర్వకారణమని ఎంపీ పేర్కొన్నారు.

- ఢిల్లీ, సెప్టెంబర్9(తెలంగాణ ముచ్చట్లు)

# భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ పథకాలు రెండింతలు

**హైదరాబాద్,సెప్టెంబర్9(తెలంగాణ ముచ్చట్లు):** భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి, రాష్ట్ర అధ్యక్షులు దారిపెల్లి చంద్రం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెలిమెల రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగాధర్, భాస్కే దశరథం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నరపు మహేందర్, రాష్ట్ర కార్యదర్శి కొమురయ్య, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు సాదిక్, జనగామ జిల్లా అధ్యక్షుడు తుది అంజయ్య తదితరులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.
నిరంతర పోరాటాల ఫలితంగా ప్రభుత్వం స్పందించిందని వారు తెలిపారు. భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ పథకాలను రెండింతలు చేస్తూ అధికారిక ప్రకటన వెలువడటం చారిత్రకమని వారు పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడే రేవంత్ రెడ్డి తమ సమస్యలు విని, ముఖ్యమంత్రిగా అయిన వెంటనే పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆయన హామీని నెరవేర్చినందుకు రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఆనందోత్సవాలు జరుపుతున్నారని చెప్పారు.
గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కార్మిక సమస్యలకు పరిష్కారం చూపుతూ ఉమ్మడి రాష్ట్రంలో గుర్తింపు కార్డులు జారీ చేయడం, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించడం వంటి చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. కానీ గత దశాబ్ద కాలం కార్మిక సంక్షేమం పూర్తిగా నిర్లక్ష్యం చెయ్యబడిందని విమర్శించారు.




**ఇంకా నెరవేర్చవలసిన డిమాండ్లు:**

60 ఏళ్లు నిండిన ప్రతి కార్మికునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి

బోగస్ కార్డులను అరికట్టాలి


వెల్ఫేర్ బోర్డుకు కార్మిక నాయకుడిని చైర్మన్‌గా నియమించాలి

కార్మికుల కోసం 1996 చట్టం సాధనలో కీలకపాత్ర పోషించిన రాష్ట్ర అధ్యక్షుడు దారిపెల్లి చంద్రానికి "అలుపెరుగని పోరాట యోధుడిగా" కార్మిక లోకం కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నేతలు వెల్లడించారు.

**ప్రభుత్వం తాజాగా ప్రకటించిన పెంపులు**

•సహజ మరణ పరిహారం: ₹1.30 లక్షల నుండి ₹2.30 లక్షలకు పెంపు •ప్రమాద మరణ పరిహారం: ₹5 లక్షల నుండి ₹10 లక్షలకు పెంపు •శాశ్వత అంగవైకల్యం పరిహారం: ₹2 లక్షల నుండి ₹5 లక్షలకు పెంపు •పాక్షిక అంగవైకల్యం పరిహారం: ₹1 లక్ష నుండి ₹2 లక్షలకు పెంపు

# ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్





**హన్మకొండ,సెప్టెంబర్09(తెలంగాణ ముచ్చట్లు):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు సిబ్బంది మొక్క అందజేసి ఆహ్వానం పలికారు. కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రత, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధి నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. రిసెప్షన్ సిబ్బంది పనితీరు, కేసుల నమోదు విధానం, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను దగ్గరగా గమనించారు. స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, స్థానిక కాలనీల పరిస్థితులు, రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీల జాబితా తదితర అంశాలపై ఇన్‌స్పెక్టర్ షుకూర్‌తో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ప్రజలతో మరింత సమన్వయం పాటించి సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. పోలీస్ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. సీపీతో పాటు సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏఎస్పీ శుభమ్ తదితర అధికారులు పాల్గొన్నారు.




## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర క్యాంపు కార్యాలయంలో ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు

- కాళోజి కి పలువురి ఘన నివాళులు...
- తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని కీర్తించిన ప్రముఖులు...

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 09, తెలంగాణ ముచ్చట్లు;** పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అని తెలంగాణ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో తన కలం ద్వారా కోట్ల మందిని ఐక్యం చేసిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 9న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర క్యాంపు కార్యాలయం ఖమ్మంలో మహాకవి కాళోజి నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం నగర మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి... కార్పొరేటర్లు, పలువురు మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు బిఆర్ఎస్, బిజెపి, సహా ఇతర పార్టీలకు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని, ఆయన కవిత్వం కేవలం సాహిత్యమే కాకుండా సామాజిక మార్పుకు మార్గం చూపిన శక్తివంతమైన ఆయుధమని అన్నారు. పేదల వేదన, ప్రజల ఆశలు, సామాజిక అన్యాయాలను ప్రతిబింబించేలా ఆయన రచనలు నేటికీ తరతరాలకు ప్రేరణనిస్తున్నాయని వారు గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించి, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ అని వారు అన్నారు. సాదాసీదా జీవనం గడిపి, తన ఆలోచనలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని వారు అన్నారు. నాడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం గర్వకారణమని వారు గుర్తు చేశారు. కాళోజీ కలలు, ఆకాంక్షలు సాకారం చేసే దిశగా మనమందరం ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు, ఖమ్మం నగర కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, బీఆర్ఎస్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు బత్తుల వసంత, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి సోమయ్య, వద్దిరాజు యువసేన నాయకులు సుంకర చిరంజీవి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు రామనాథం, పి శరత్, వసంత లక్ష్మి, కే పద్మ, చీర్ల కోటేశ్వరరావు, గొట్టం శ్రీనివాసరావు, బిజెపి ఖమ్మం టౌన్ నాయకులు దాసరి మధు, వడ్డెర సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకన్న, చల్లా గాంధీ, ప్రవీణ్, వైకే బాబు, అశోక్, టీ యూ డబ్ల్యూ జె (టీ జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, వీడియో జర్నలిస్ట్ జానపాటి ఈశ్వర ప్రసాద్, రిపోర్టర్ పిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రి పంపిణీ

- నేడే ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఖమ్మం కు రాక
- ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ నాయకులు వేల్పుల మురళి



**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 9, తెలంగాణ ముచ్చట్లు;** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్ నగరి ప్రీతం బుధవారం ఖమ్మం రానున్నారు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ విభాగం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్సీ విభాగం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ నాయకులు వేల్పుల మురళి విలేకరుల సమావేశంలో మాట్లాడారు జిల్లా నుండి దళిత నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు గ్రామ గ్రామాన మండల అధ్యక్షులు వివిధ హోదాలో ఉన్న దళిత నాయకులు అందరూ పాల్గొని మీటింగ్ ను జయప్రదం చేయాలని అందరూ సమన్వయంతో పనిచేసే పార్టీలో మన పాత్ర ఉండాలని చైర్మన్ అడుగుజాడల్లో దళితులందరూ ఐక్యంగా ఉండి గ్రామపంచాయతీ ఎంపిటిసి జడ్పిటిసి మున్సిపాలిటీ ఎన్నికలలో కలిసికట్టుగా పనిచేసి పార్టీని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేసే దిశగా ఎస్సీ లందరూ నగరి ప్రీతం నాయకత్వంలో పనిచేయాలని వేల్పులు మురళి విలేకరుల సమావేశంలో మాట్లాడారు
ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నగరి ప్రీతం పర్యటనను జయప్రదం చేసి విజయవంతం చేయాలని కోరారు.

## నాచారంలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రి పంపిణీ

**సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమానికి ప్రజల ప్రశంసలు**

**నాచారం, సెప్టెంబర్ 09(తెలంగాణ ముచ్చట్లు):** సమాజ సేవలో ముందుండే సీనియర్ సిటిజన్స్ ఫోరం తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో నాచారంలోని వెస్లీ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల కోసం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్లు, పెన్నులు తదితర స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమానికి అధ్యక్షులు సింగిరికొండ నరసింహ, ఊర బాబురావు, పివి రమణయ్య, నేలంటి సత్యనారాయణ, గర్రె రాఘవేంద్రరావు, మంచుకొండ చిన్న బిక్షమయ్యలు నాయకత్వం వహించారు.ఈ కార్యక్రమానికి గ్లోబల్ ప్రెసిడెంట్ టంగుటూరి రామకృష్ణ పంపిన చీరలు కూడా అందించారు. పాఠశాలలోని టీచర్లు, ఆయాలు, మధ్యాహ్న భోజనం అందించే సిబ్బంది మొత్తం 25 మందికి చీరలను పంపిణీ చేసి వారి సేవలను గౌరవించారు. విద్యార్థులు సరైన విద్యను అందుకునేందుకు అవసరమైన సామగ్రిని అందించడం వల్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బారాస రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్ హాజరై, విద్యావంతమైన సమాజ నిర్మాణానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ, "సేవ భావనతో ముందుకొచ్చే ప్రతి ఒక్కరి పాత్ర సమాజ అభివృద్ధిలో కీలకమైనది. పిల్లలకు విద్య అందించేందుకు, ఉపాధ్యాయులకు గౌరవాన్ని అందించేందుకు ఇది మంచి ముందడుగు" అని పేర్కొన్నారు.ఇక కార్యక్రమానికి నాచారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండల శ్రీరామ్, సత్య నారాయణ బొగ్గారపు రమేష్ ,కట్ట బుచ్చన్న గౌడ్, విట్టల్ యాదవ్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని వీక్షించిన పలువురు స్థానికులు, సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ముందుకొచ్చిన ప్రతి ఒక్కరిని అభినందించారు.సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు, "విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలు అందించడమే కాదు, ఉపాధ్యాయులు, సిబ్బంది సేవలను గుర్తించి గౌరవించడం కూడా ముఖ్యమని" తెలిపారు. సమాజానికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు ముందడుగు వేస్తామని తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# తేజ సజ్జను అవమానించిందెవరు?

'హనుమాన్' సినిమాతో ఒక్కసారిగా పాన్ ఇండియా స్థాయిలో స్టార్ అయిపోయాడు తేజ సజ్జ. ఆ సినిమాకు ముందు హీరోగా తనేమంత పాపులర్ కాదు. బాల నటుడిగా చాలా సినిమాలు చేసినప్పటికీ.. ఓ బేబీ, జాంబి రెడ్డి సినిమాలతో తనకు వచ్చిన గుర్తింపు తక్కువే. కానీ 'హనుమాన్'తో తన కెరీర్ మారిపోయింది. అలా అని అంతకుముందు అతను కెరీర్లో ఇబ్బందులు పడకుండా ఏమీ లేదు. హీరో కావాలనుకున్నపుడు అవకాశాల కోసం అతనూ దర్శక నిర్మాతల చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఆ సమయంలో ఒక పెద్ద దర్శకుడు తనను ఎలా ఆశ చూపి ఎలా దెబ్బ కొట్టాడో 'మిరాయ్'కి సంబంధించిన ఓ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో వెల్లడిరచాడు తేజ. తాను హీరో అవ్వాలనుకున్నపుడు ఎన్నో కష్టాలు పడ్డానని.. మోసాలు, రిజెక్షన్లు, అవమానాలు అన్నీ చూశానని తేజ తెలిపాడు. తనను మోసం చేసిన వాళ్లలో చాలామంది పెద్ద మనుషులు ఉన్నారని అతనన్నాడు. ఒక స్టార్ డైరెక్టర్ తనకు కథ చెప్పి షూటింగ్ మొదలు పెట్టాడని.. 15 రోజులు షూటింగ్ కూడా చేశాడని.. కానీ ఒక రోజు హఠాత్తుగా సెట్స్‌కు ఇంకో హీరో వచ్చాడని.. ఆ సినిమాలో అతనే హీరో అని అప్పుడు తనకు అర్థమైందని తేజ వెల్లడిరచాడు. తన కంటే ముందు ఆ హీరోకు కథ చెప్పిన ఆ దర్శకుడు.. తనకు సీన్స్ చూపించడం కోసం తనతో మాక్ షూట్ చేశాడని తర్వాత తెలిసిందని తేజ బాధాకరమైన విషయాన్ని బయటపెట్టాడు. ఇది ఎలాంటి వ్యక్తికైనా ఎంతో బాధ కలిగించే విషయం అనడంలో సందేహం లేదు.

# లిటిల్ హార్ట్స్ విజయ రహస్యం..

హెడిరగ్ చూసి ఆశ్చర్యపోతున్నారా. టాలీవుడ్ దర్శక నిర్మాతలు కొందరు ప్రస్తుతం ఇదే ప్రశ్న వేసుకుంటున్నారు. ఎలాంటి అంచనాలు లేకుండా ఒక ఓటిటి సినిమాగా మొదలై థియేటర్లలో విడుదలైన లిటిల్ హార్ట్స్ ఇంత పెద్ద విజయం సాధించడం చూసి చాలా మందికి నిద్ర రావడం లేదు. సోషల్ మీడియాలో పాపులరైన మౌళిని టికెట్లు కొని మరీ థియేటర్లలో చూస్తారా అనే అనుమానాలు బద్దలు కొడుతూ కేవలం మూడు రోజులకే పన్నెండు కోట్ల గ్రాస్ వసూలు చేయడం ఆషామాషి విషయం కాదు. అందులోనూ మొదటి రోజే బ్రేక్ ఈవెన్ కావడం ఈ మధ్య కాలంలో ఏ సినిమాకు జరగలేదన్నది అందరూ ఒప్పుకునే వాస్తవం. మరి లిటిల్ హార్ట్స్ ఇంతగా సక్సెస్ కావడానికి కారణమేంటని తెలుసుకోవడానికి పెద్దగా రీసెర్చ్ అక్కర్లేదు. చిన్న కామన్ సెన్స్ అంతే. ప్రేక్షకులు వరల్డ్ బిల్డింగ్ సినిమాలు చూసి బోర్ కొట్టేసి కాస్త ఫ్రెష్ నెస్, ఎంటర్‌టైన్మెంట్ కోసం ఎదురు చూస్తున్నారు. టయర్ 2 స్టార్లు సైతం కెజిఎఫ్, పుష్ప లాంటివి కోరుకుంటూ నిర్మాతలతో కోట్లు ఖర్చు పెట్టిస్తున్న టైంలో ఓ రెండు గంటలు నవ్వుకునే సినిమాలు రావడం తగ్గిపోయింది. జాతిరత్నాలు తర్వాత మళ్ళీ ఆ స్థాయి ఇంపాక్ట్ వేరే మూవీ చూపించలేదు. అంత కాకపోయినా లిటిల్ హార్ట్స్ ఈ మాత్రం గ్రాండ్ రెస్పాన్స్ దక్కించుకోవడం భుజాలు తడుముకుని మరీ ఆలోచించాల్సిన విషయం. వీక్ డేస్ మొదలయ్యాయి కాబట్టి డ్రాప్స్ ఎంత శాతం ఉంటాయనే దాన్ని బట్టి లిటిల్ హార్ట్స్ రేంజ్ ఆధారపడి ఉంది. నిర్మాతలు ఇప్పటికే లాభాల్లో ఉన్నారు. ఈటీవీ విన్ మరో జాక్ పాట్ కొట్టేసింది.





# జడలో మల్లెపూలకు లక్ష రూపాయల జరిమానా

దక్షిణ భారతీయులకి మల్లెపూలంటే ఎంత ప్రత్యేకమో చెప్పక్కర్లేదు. ప్రతి పండుగ, వేడుక, రోజువారీ జీవితంలోనూ మహిళలు జుట్టులో మల్లెపూలు ధరించడం ఆనవాయితీ. కానీ ఈ సాంప్రదాయ అలవాటు ఆస్ట్రేలియాలో ఒక పెద్ద సమస్యగా మారింది. మలయాళ నటి నవ్యా నాయర్ తాజాగా దీనికి ఉదాహరణ అయ్యారు. మెల్‌బోర్న్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆమె దగ్గర 15 సెంటీమీటర్ల పొడవు గల మల్లె గజ్రా ఉన్నందుకు అధికారులు రూ.1.14 లక్షల జరిమానా వేశారు. నవ్యా ఆస్ట్రేలియాలోని మలయాళీ సంఘం నిర్వహించిన ఓనమ్ వేడుకల్లో పాల్గొనడానికి వెళ్ళారు. బయలుదేరే ముందు ఆమె తండ్రి మల్లెపూలు కొనిచ్చి, ''కోచి నుంచి సింగపూర్ వరకు ఒక భాగం వాడుకో, మిగతావి హ్యాండ్‌బ్యాగ్‌లో పెట్టుకో'' అని ఇచ్చారు. అదే మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్ట్‌లో ఆమెను ఇబ్బందుల్లోకి నెట్టింది. ''నేను చేసినది చట్టానికి విరుద్ధమని అక్కడే తెలిసింది. అనుకోకుండా చేసినా తప్పే అని అధికారులు చెప్పారు. జరిమానా 28 రోజుల్లో చెల్లించాల్సిందే అన్నారు'' అని నవ్యా వెల్లడిరచారు. ఇక ఆస్ట్రేలియా బయోడైవర్సిటీ రూల్స్ ప్రకారం, పూలు, పండ్లు, విత్తనాలు, మొక్కల వేర్లు వంటి వాటిని బయట నుంచి దేశంలోకి తీసుకెళ్లరాదు. అవి స్థానిక పర్యావరణానికి హాని కలిగించే అవకాశముందని భావిస్తారు. అందుకే చిన్న గజ్రా ఉన్నా జరిమానా తప్పదని అధికారులు చెబుతున్నారు. ఆకస్మిక జరిమానా ఆమెను షాక్‌కు గురిచేసినా, ఓనమ్ ఉత్సాహం మాత్రం తగ్గలేదు. మెల్‌బోర్న్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొని అభిమానులతో ఫోటోలు పంచుకున్నారు. ''ఆకాశంలోనే నా మొదటి తిరువోణం జరుపుకున్నా'' అంటూ సోషల్ మీడియాలో రీల్ కూడా పోస్ట్ చేశారు.

# అది సినిమా మాత్రమే కాదు.. నా జీవితంలో ఓ గొప్ప వరం

వివాదాస్పద డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'రంగీలా'. 1995లో వచ్చిన ఈ మూవీతో హీరోయిన్ ఊర్మిళకు ఫుల్ పాపులారిటీ వచ్చింది.ఒక్కసారిగా అమ్మడు రేంజ్ మారిపోవడంతో స్టార్ హీరోయిన్‌గా మారిపోయిన ఆమె వరుస అవకాశాలు అందుకుంది. ఇదిలా ఉంటే.. తాజాగా, 'రంగీలా' సినిమా వచ్చి నేటితో 30 ఏళ్లు పూర్తి అయింది. ఈ విషయాన్ని తెలుపుతూ హీరోయిన్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ''రంగీలా కేవలం ఒక సినిమా మాత్రమే కాదు.. నవరసాల వేడుక. 30 ఏళ్ల క్రితం ఈ మూవీ మీ అందరినీ ఆకర్షించింది. నేటికి అది అదే శక్తితో మిమ్మల్ని ఆ మొదటి క్షణానికి తీసుకెళ్తుంది. నా జీవితంలో భాగమై నన్ను ప్రేమతో అలింగనం చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కలలు కనే ధైర్యాన్ని ఇచ్చి, నన్ను ఒక ప్రత్యేక స్థానంలో నిలిపిన మీ మద్దతు నా జీవితంలో గొప్ప వరం లాంటిది'' అని రాసుకొచ్చింది. అలాగే ఓ వీడియోను కూడా షేర్ చేసి అందరినీ మైమరపించింది. రంగీలారే ఐకానిక్ పాటను స్టెప్పులేస్తూ అభిమానులు మళ్లీ మాజిక్‌లోకి తీసుకెళ్లింది. ఇక అది చూసిన నెటిజన్లు ఆమె అందం, అభినయం గురించి పొగుడుతున్నారు.





# ఆ ఇద్దరికీ జాక్ పాట్

బన్నీ వాసు అంటే గీతా ఆర్ట్స్.. గీతా ఆర్ట్స్ అంటే బన్నీ వాసు.. రెండు దశాబ్దాలకు పైగా సాగుతున్న బంధమిది. అల్లు అర్జున్ స్నేహితుడిగా గీతా ఆర్ట్స్‌లోకి ప్రవేశించిన వాసు.. బయటి వాడు అయినప్పటికీ.. అల్లు కుటుంబంలో ఒకడిలా మారిపోయాడు. నిర్మాణ సంస్థను అతడి చేతికి అప్పగించి ప్రొడక్షన్ మొత్తం తనే చూసుకునే స్వేచ్ఛ ఇచ్చారు అల్లు అరవింద్. అల్లువారి అనుభవం, వాసు యంగ్ మైండ్ కలిసి ఆ సంస్థ విజయవంతంగా సాగుతోంది. ఒకప్పటి దిగ్గజ నిర్మాణ సంస్థలు చాలానే ప్రొడక్షన్ ఆపేసి తెరమరుగు అయిపోగా.. గీతా ఆర్ట్స్ మాత్రం సక్సెస్ ఫుల్‌గా సాగడంలో బన్నీ వాసు పాత్ర కీలకం. ఐతే ఈ మధ్య వాసు తనకంటూ ఒక నిర్మాణ సంస్థ ఉండాలనుకున్నాడు. అలా అని అతనేమీ గీతా సంస్థ నుంచి బయటికి వచ్చేయలేదు. అరవింద్‌తో విభేదించలేదు. తన అభిరుచి మేరకు వేరుగా సినిమాలు నిర్మించడం, డిస్ట్రిబ్యూట్ చేయాలనుకున్నాడు. అందులో భాగంగానే మిత్రమండలి అనే సినిమాను నిర్మిస్తున్నాడు. దీంతో పాటు వంశీ నందిపాటితో కలిసి లిటిల్ హార్ట్స్ అనే చిన్న సినిమాను డిస్ట్రిబ్యూట్ చేశాడు. బన్నీ వాసు 'లిటిల్ హార్ట్స్'ను డిస్ట్రిబ్యూట్ చేయడం వెనుక మరో వ్యక్తి పాత్ర కీలకం. అతనే.. వంశీ నందిపాటి. కంటెంట్ ఉన్న చిన్న సినిమాలను గుర్తించి డిస్ట్రిబ్యూట్ చేసి మంచి ఫలితాలు అందుకుంటాడని వంశీకి పేరుంది. 'పొలిమేర 2' సహా కొన్ని చిత్రాలతో అతను సక్సెస్ సాధించాడు. 'లిటిల్ హార్ట్స్'లో మంచి కంటెంట్ ఉందనే విషయాన్ని గుర్తించి.. బన్నీ వాసుకు సినిమా చూపించి, ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చాక తనతో కలిసి సినిమాను కొని రిలీజ్ చేసింది వంశీనే. చిన్న బడ్జెట్ సినిమా కావడంతో రూ.2.5 కోట్లకే సినిమా హక్కులు దక్కాయి.




# కాజల్ ప్రమాదంపై వదంతులు..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ కు ఘోర రోడ్డు ప్రమాదం జరిగినట్లు పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ ప్రమాదంలో కాజల్ ప్రాణాలు కోల్పోయినట్లు పలు పుకార్లు సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్నాయి. వీడియోలు కూడా వైరల్ అయ్యాయి. దీంతో ఈ విషయం తెలుసుకున్న అభిమానులు ఆందోళన చెందుతూ పలు పోస్టులు పెడుతున్నారు. ఆమెను ట్యాగ్ చేస్తూ కోలుకోవాలని కామెంట్లు చేస్తున్నారు. ఈక్రమంలో.. తాజాగా, కాజల్ అగర్వాల్ ట్విట్టర్ ద్వారా యాక్సిడెంట్ వార్తలపై స్పందించి క్లారిటీ ఇచ్చింది. ''నేను ప్రమాదానికి గురైనట్లు వస్తున్న వార్తలు నా దృష్టికి వచ్చాయి. అలాగే నేను లేనని కూడా ప్రచారం చేశారు. అందులో వాస్తవం లేదు. నిజం చెప్పాలంటే అవి చూసి నేను చాలా నవ్వుకున్నాను. ఎందుకంటే.. ఇంతకుమించిన ఫన్నీ న్యూస్ ఉండదు. అవన్నీ పూర్తిగా అవాస్తవం. దేవుడి దయ వల్ల నేను క్షేమంగా, సురక్షితంగా ఉన్నాను. అంతేకాకుండా మరింత బాగానే ఉన్నానని మీ అందరికీ తెలుపుతున్నాను. ఇలాంటి తప్పుడు వార్తలను నమ్మవద్దని లేదా ప్రచారం చేయవద్దని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. ప్రేమ కృతజ్ఞతతో మీ కాజల్'' అని రాసుకొచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. దీంతో అది చూసిన అభిమానులు కాస్త ఊపిరిపీల్చుకున్నారు.

## బూకీగా మారిన పూకీ..

# ప్రేక్షకుల దెబ్బకు టైటిల్ చేంజ్

విజయ్ ఆంటోని మేనల్లుడు అజయ్ దిషాన్ హీరోగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. 'పూకీ' అనే టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం తమిళంతో పాటు తెలుగులో కూడా సేమ్ టైటిల్‌తో రాబోతున్నట్లు మూవీ టీమ్ అనౌన్స్ చేశారు. ఇక టైటిల్ అనౌన్స్‌మెంట్ నుంచి సోషల్ మీడియాలో ట్రోల్స్ స్టార్ట్ అయ్యాయి. ఆ పదానికి మీనింగ్ ఏంటి? బూతు అర్థం వచ్చేలా టైటిల్ పెట్టడం ఏమిటి? అంటూ ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమా టైటిల్‌ను 'బూకీ'గా మార్చుతూ అనౌన్స్ చేశారు. అలాగే పూజా కార్యక్రమాలు గ్రాండ్‌గా స్టార్ట్ చేశారు. మంచు లక్ష్మి, విజయ్ ఆంటోని, సునీల్, సత్యదేవ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఇక ఈ చిత్రంలో యంగ్ బ్యూటీ అండ్ మోడల్ ఆర్‌కే ధనుషను హీరోయిన్‌గా ఫిక్స్ చేశారు మేకర్స్. ప్రజెంట్ ఈ పూజా కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. కాగా.. తమిళంలో విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ పతాకంపై విజయ్ ఆంటోనీ భార్య ఫాతిమా విజయ్ ప్రొడ్యూస్ చేస్తున్న ఈ సినిమాను తెలుగులో సర్వంత్ రామ్ క్రియేషన్స్ పతాకంపై జివ్వాజి రామాంజనేయులు సమర్పణలో విడుదల చేస్తున్నారు. సెప్టెంబర్ 8న పూజా కార్యక్రమంతో 'బూకీ' చిత్రం స్టార్ట్ కానుంది.





# ఈ సినిమాతోనే డైరెక్టర్ నా పార్టనర్ అయ్యాడు..

తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు మరో సూపర్ హీరో మూవీ సిద్ధమవుతోంది. 'ఇట్స్ మై లవ్‌స్టోరీ' ఫేమ్ అరవింద్ కృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ మూవీ 'ఏ మాస్టర్ పీస్' అనే టైటిల్‌తో దర్శకుడు సుకు పూర్వజ్ తెరకెక్కిస్తున్నాడు. ఇందులో జ్యోతి పూర్వజ్, మనీష్ గిలాడ, అషు రెడ్డి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీకాంత్ కండ్రేగుల, మనీష్ గిలాడ, ప్రజయ్ కామత్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీని వచ్చిన టీజర్‌కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. క్లైమాక్స్ సీన్స్ రూపొందిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా మీడియాతో ముచ్చటించారు మూవీ టీమ్. ఇందులో భాగంగా.. హీరోయిన్ జ్యోతి పూర్వాజ్ మాట్లాడుతూ 'నేను రెండేళ్ల కిందట ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చాను. ఆ తర్వాత ఈ సినిమా వల్ల పూర్వాజ్ నా లైఫ్ పార్టనర్‌గా మారాడు. 'ఏ మాస్టర్ పీస్' సూపర్బ్ స్క్రిప్ట్‌తో వస్తోంది. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ డిఫరెంట్ వేరియేషన్స్‌లో ఉంటుంది. ప్రేక్షకులు ఒక్కోసారి ఆశ్చర్యపోతారు. నా కెరీర్‌లో నటిగా సంతృప్తినిచ్చిన క్యారెక్టర్ ఇది. మైథాలజీని, సూపర్ హీరో జానర్‌ను కలిపి ఒక గొప్ప చిత్రాన్ని డైరెక్టర్ పూర్వాజ్ రూపొందిస్తున్నారు. నేను పేర్లు చెప్పను గానీ తెలుగులో వచ్చిన కొన్ని గొప్ప చిత్రాల సరసన 'ఏ మాస్టర్ పీస్' చేరుతుంది. సూపర్ హీరోను మనం ఎలా ఊహించుకుంటామో అలా అరవింద్ కృష్ణ కనిపిస్తారు. అరవింద్ కృష్ణతో నేను గతంలో ఓ చిత్రంలో నటించాను. మా ప్రొడ్యూసర్స్ అందరికీ థ్యాంక్స్. భారీ మేకింగ్‌తో 'ఏ మాస్టర్ పీస్' రూపొందిస్తున్నాం. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది' అని తెలిపింది.

Printed Published and Owned by RAJESH BOLLEPAKA Printed at Amulya Publications and Printers Graphics.H.No:2-19/1 Thatikayala Dharmasagar, Hanmakonda.506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda 506151 Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710. Contact:9493669669 Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in